సమగ్రాభివృద్ధికి ప్రణాళిక: మంత్రి

భీమవరం కలెక్టరేట్, న్యూస్‌టుడే: స్వర్ణాంధ్ర-2047లో భాగంగా జిల్లా సమగ్రాభివృద్ధికి ప్రణాళిక రూపొందించాలని రాష్ట్ర జలవనరులశాఖ మంత్రి నిమ్మల రామానాయుడు అన్నారు. జిల్లా అభివృద్ధి ప్రణాళిక రూపకల్పనపై ప్రజాప్రతినిధులు, పారిశ్రామికవేత్తలు, వివిధ వర్గాల వారితో కలెక్టరేట్‌లో శుక్రవారం సాయంత్రం నిర్వహించిన సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. అన్ని రంగాల్లో రాష్ట్రాన్ని అగ్రస్థానంలో నిలిపేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. స్థానిక వనరులను సద్వినియోగం చేసుకుంటూ జిల్లా అభివృద్ధికి బాటలు వేసేలా ప్రణాళిక ఉండాలని సూచించారు. భౌగోళిక పరిస్థితులు, పరిశ్రమలు, వ్యవసాయ రంగాల ప్రగతిపై సమీక్ష జరిపారు. వివిధ శాఖలు రూపొందించిన ప్రణాళికలను కలెక్టర్ నాగరాణి పవర్‌పాయింట్ ప్రజంటేషన్ ద్వారా వివరించారు. ఉండి ఎమ్మెల్యే కనుమూరి రఘురామకృష్ణరాజు మాట్లాడుతూ భీమవరం ప్రాంతంలో తప్పనిసరిగా విమానాశ్రయం ఏర్పాటు చేయాలన్నారు. తాడేపల్లిగూడెం ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ మాట్లాడుతూ పట్టణాలకు దీటుగా పల్లెలు అభివృద్ధి చెందాలంటే అనుసంధాన రహదారులు అవసరమన్నారు. నరసాపురం ఎమ్మెల్యే బొమ్మిడి నాయకర్ మాట్లాడుతూ తీర ప్రాంతాన్ని అభివృద్ధి చేస్తే మత్స్యకారుల జీవనప్రమాణాలు మెరుగుపడతాయని పేర్కొన్నారు.


మాట్లాడుతున్న రామానాయుడు, చిత్రంలో కలెక్టర్, జేసీ, ఎమ్మెల్యేలు

● స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమంలో క్లీన్లీనెస్ యూనిట్స్ విభాగంలో జిల్లా రాష్ట్రంలోనే మొదటిస్థానంలో నిలిచినట్లు అధికారులు తెలిపారు. దీనికి సంబంధించి ప్రభుత్వం నుంచి వచ్చిన పురస్కారాన్ని మంత్రి ఆధ్వర్యంలో ప్రజాప్రతినిధులు కలెక్టర్, జేసీలకు అందజేశారు.

కొనేది రూ.17.. అమ్మేది రూ.60



ప్రస్తుతం బహిరంగ మార్కెట్‌లో కేజీ ఉల్లి రూ.60 నుంచి రూ.70 వరకు విక్రయిస్తుంటే రైతుకు చెల్లించే ధర రూ.17 ఉండటం గమనార్హం.

తాడేపల్లిగూడెం అర్బన్, న్యూస్‌టుడే: కూరల్లో నిత్యావసరమైన ఉల్లి ధర ఆకాశాన్నంటుతోంది. రైతుకు మాత్రం గిట్టుబాట ధర లభించకపోవడం గమనార్హం. తాడేపల్లిగూడెం బ్రహ్మానందరెడ్డి మార్కెట్ ఉల్లి వ్యాపారానికి పెట్టింది పేరు. మహారాష్ట్ర, మధ్యప్రదేశ్, కర్ణాటక రాష్ట్రాలతో పాటు మన రాష్ట్రంలోని కర్నూలు, ప్రకాశం, గుంటూరు జిల్లాల నుంచి పెద్ద మొత్తంలో ఉల్లి గూడెం మార్కెట్‌కు దిగుమతి అవుతుంది. దేశ విదేశాలకు పెద్ద మొత్తంలో ఉల్లిపాయలు ఎగుమతి చేస్తుంటారు. దళారులంతా సిండికేట్‌గా ఏర్పడి సరైన ధర కల్పించకుండా రైతులను ఇబ్బందులకు గురి చేస్తున్నారు. ప్రధానంగా కర్నూలు రైతులు దళారుల కారణంగా తీవ్రంగా నష్టపోవాల్సి వస్తోంది.

నమ్మి వస్తే... గూడెం మార్కెట్‌లో ఉల్లిపాయలకు మంచి ధర వస్తుందని సుదూర ప్రాంతాల రైతులు కిరాయి కట్టించుకుని ఇక్కడకొస్తున్నారు. వ్యాపారులు చెబుతున్న ధర చూసి రైతులు కంగు తింటున్నారు. రవాణాకు రూ.వేలు వెచ్చించి తీసుకొచ్చిన పంట వెనక్కి తీసుకెళ్లలేక నష్టానికే అమ్ముకుని దళారుల చేతుల్లో నిండా మోసపోతున్నారు. అధికారుల పర్యవేక్షణ లేకపోవడంతో దళారులు ఆడిందే ఆట పాడిందే పాటగా మారింది.

హోల్‌సేల్ మార్కెట్‌కు వచ్చే లోడులు (రోజుకు)
25 టన్నుల లారీలు 12
హోల్‌సేల్ ధర కేజీ : రూ.50 నుంచి రూ.60
బహిరంగ మార్కెట్ ధర కేజీ రూ.60 – రూ.70

డిమాండ్ ఉన్నా..



మార్కెట్‌లో ఎంత డిమాండ్ ఉన్నా దళారుల కారణంగా రైతులకు తీవ్ర నష్టం జరుగుతోంది. ఎకరానికి రవాణా ఛార్జీలతో కలిపి రూ.2 లక్షల వరకు పెట్టుబడి అవుతోంది. పంట విక్రయిస్తే రూ.1.50 లక్షలు మాత్రమే వస్తోంది. రూ.50 వేలకు పైగా నష్టపోవాల్సి వస్తోంది. గూడెం మార్కెట్‌లో ఎక్కడా లేని విధంగా కేజీకీ రూ.17 మాత్రమే చెల్లిస్తున్నారు. గత్యంతరం లేక నష్టానికే పంటను విక్రయించుకోవాల్సి వస్తోంది.

-హరీశ్, ఉల్లిరైతు, పి.కోటకొండ గ్రామం



బాబోయ్.. వేసవిలా ఎండలు!

నైరుతి నిష్క్రమించినా ఏదీ ఉపశమనం

కుక్కునూరు, పోలవరం, న్యూస్‌టుడే: వాతావరణ మార్పులు ప్రజలను ఉక్కిరిబిక్కిరి చేస్తున్నాయి. ప్రస్తుతం నైరుతి నిష్క్రమించింది. వర్షాలు తగ్గుముఖం పట్టాయి. మామూలుగా అయితే చలి వాతావరణం పెరగాలి. కానీ ఎండలు ప్రచండంగా కాస్తున్నాయి. శుక్రవారం ఉమ్మడి జిల్లా ప్రజానీకం ఉక్కబోతతో సతమతమయ్యారు. చాలా చోట్ల మధ్యాహ్న సమయంలో వీధులు నిర్మానుష్యంగా మారాయి. మధ్యాహ్నం ఒంటి గంట సమయంలో రియల్‌టైమ్ ఉష్ణోగ్రతలను పరిశీలిస్తే.. పశ్చిమలో అత్యధికంగా తాడేపల్లిగూడెం మండలం జగన్నపేటలో 36.01, ఏలూరు జిల్లా నూజివీడు మండలం మీర్జాపురంలో 36.65 డిగ్రీల చొప్పున నమోదయ్యాయి. ఏలూరు జిల్లాలోని 18 మండలాల్లో 35 డిగ్రీలకు పైబడి నమోదు కావడం జిల్లాలో ఎండల తీవ్రతకు అద్దంపడుతోంది.. ఇందులో 8 మండలాల్లో 36 డిగ్రీలకు పైబడి ఎండ తీవ్రత కొనసాగింది. పచ్చని పంట పొలాలతో చల్లని వాతావరణంతో ఉండే డెల్టా ప్రాంతంలో కూడా అత్యధిక ఉష్ణోగ్రత నమోదు కావడం ఆశ్చర్యకరం. నైరుతి కాలం గత నాలుగు నెలల్లో తొమ్మిది అల్పపీడనాలు, భారీ వర్షాలతో ఉమ్మడి జిల్లా అతలాకుతలం కాగా, ఇప్పుడు తీవ్రమైన ఎండలతో సతమతమవ్వాల్సి వస్తోంది.

శుక్రవారం ఒంటిగంట సమయంలో 36 డిగ్రీలకు పైబడి ఉష్ణోగ్రతలు నమోదైన ప్రాంతాలు

మండలం	గ్రామం
నూజివీడు	మీర్జాపురం
ఏలూరు	శ్రీపర్రు
టి.నరసాపురం	రాజుపోతేపల్లి
ఉంగుటూరు	కాకర్లమూడి
ముదినేపల్లి	ముదినేపల్లి
ఏలూరు	ఏలూరు
కొయ్యలగూడెం	గవరవరం
లింగపాలెం	ధర్మాజీగూడెం
తాడేపల్లిగూడెం	జగన్నపేట
పెనుగొండ	పెనుగొండ
భీమవరం	గొల్లవానితిప్ప

ఈనాడు డిజిటల్, భీమవరం, తణుకు గ్రామీణం, న్యూస్‌టుడే: జిల్లాలో నిన్నమొన్నటి వరకు నామినేటెడ్ పదవులపై జరిగిన చర్చ ప్రస్తుతం మద్యం దుకాణాలపై జరుగుతోంది. వీటిని ప్రైవేటు వ్యాపారులకు అప్పగించాలని ఎన్డీయే ప్రభుత్వం నిర్ణయించడంతో పోటీపడే వారి సంఖ్య ఎక్కువగానే ఉంటుందని, బినామీ పేర్లతో వాటిని దక్కించుకుని తమ గుప్పెట్లో పెట్టుకోవాలన్న ఆలోచనతో నేతలు ముందుకు వెళ్తున్నారు. దీనికి సహకరించాలని అటు ఎమ్మెల్యేలను, ఇటు ఎక్సైజ్ అధికారులను ఒప్పించేందుకు పావులు కదుపుతున్నారు.

నేతల పట్టు... వ్యాపారులు సిండికేటు

పెద్దలకు రూ.8 లక్షల నుంచి రూ.25 లక్షలు చెల్లించాల్సిందే

పెద్దల ప్రయత్నాలు.. జిల్లాలో మద్యం దుకాణాలను దక్కించుకునేందుకు పలువురు ముఖ్యనేతలు, వారి బంధువులు, అనుచరులు తీవ్ర ప్రయత్నాలు చేస్తున్నారు. కొన్ని నియోజకవర్గాల్లో ఎక్సైజ్ శాఖ అధికారులను సైతం తమకు అనుకూలమైన వారినే రప్పించుకున్నారు. బినామీ పేర్లతో దరఖాస్తు చేయించేందుకు సిద్ధమయ్యారు. టెండరు దాఖలు సందర్భంగా అనుసరించాల్సిన వ్యూహాలపై అనుచరులతో మంతనాలు సాగిస్తున్నారు. వీలైనన్ని ఎక్కువ దుకాణాలు దక్కించుకునేందుకు తీవ్ర ప్రయత్నాలు చేస్తున్నారు.

ముందే చెల్లించాలి.. మద్యం దుకాణాలకు పెద్ద మొత్తంలో పోటీ నెలకొనడంతో అధికార పార్టీ నేతలకు, ఎమ్మెల్యేలకు మేమెంత చెబితే అంతంటూ కొంతమంది బడా బాబులు తయారై బేరసారాలకు తెర లేపుతున్నారు. టెండర్ల ప్రక్రియ ముగిసి ప్రభుత్వానికి చెల్లించే నగదుతో పాటు ఆయా నియోజకవర్గాల్లో వ్యాపారాన్ని బట్టి ఒక్కో మద్యం దుకాణానికి రూ.8 నుంచి రూ.25 లక్షలు పెద్దలకు చెల్లించాలన్న ప్రతిపాదన తెరపైకి తెచ్చినట్లు తెలిసింది.



మిన్నకుంటున్నారు జిల్లాలో భీమవరం, తాడేపల్లిగూడెం, తణుకు ప్రాంతాల్లో కొంతమంది సిండికేట్‌గా ఏర్పడి ఒక్కో దుకాణానికి 12 మంది చొప్పున టెండరు దాఖలు చేయడానికి సిద్ధమైనట్లు తెలిసింది. దుకాణాలు దక్కించుకునేందుకు కొంత మంది వైకాపా నాయకులు చాకచక్యంగా కూటమి నాయకులతో కుమ్మక్కైనట్లు తెలిసింది. పెట్టుబడి పెడతామని, పేరు మాత్రం మీదేనంటూ తెరపైకి వస్తున్నారు. ఖర్చంతా వైకాపా నాయకులు భరించేలా... వచ్చిన ఆదాయంలో ఇరుపార్టీల నాయకులు పంచుకునేలా ప్రణాళిక చేసినట్లు తెలిసింది

మూడోరోజు 100కు పైగా దరఖాస్తులు

భీమవరం పట్టణం, న్యూస్‌టుడే: జిల్లాలో మద్యం దుకాణాల ఏర్పాటుపై తెరవెనుక మంత్రాంగాలు జోరందుకున్నాయి. వ్యక్తిగతంగా దరఖాస్తు చేసేవారు కూడా శుక్రవారం ఆబ్కారీ స్టేషన్ల వద్ద వరుసకట్టారు. జిల్లాలో ఆరు స్టేషన్ల పరిధిలో శుక్రవారం 100కు పైగా దరఖాస్తులు అందినట్లు ఆ శాఖ అధికారులు చెబుతున్నారు.

ప్రోత్సాహమస్తు ఈ నెల నుంచే పెంచిన సాయం వర్తింపు — 6లో
వెంటాడుతున్న ప్లాస్టిక్ భూతం



అద్దె పేరిట లక్షలు పోశారు ఇది ట్రిపుల్ ఐటీలో మరమ్మతులకు గురైన విద్యుత్తు ట్రాన్స్‌ఫార్మర్. గత నాలుగేళ్ల నుంచి ఇక్కడే ఉంది. అధికారులు మాత్రం కొత్తది కొనుగోలు చేయకుండా అద్దె ప్రాతిపదిక మరో ట్రాన్స్‌ఫార్మర్‌ను ఏర్పాటు చేశారు. దీనికి నెలకు రూ.80 వేల చొప్పున ఇప్పటి వరకు రూ.38.4 లక్షల వరకు అద్దె చెల్లించారు. భవిష్యత్తులోనూ చెల్లిస్తారు. రూ.30 లక్షలకు కొత్త ట్రాన్స్‌ఫార్మర్ వస్తున్నా అధికారులు కొనుగోలు చేయలేదు. దీంతో అద్దె రూపంలో రూ.లక్షల ప్రభుత్వ సొమ్ము వృథా అవుతోంది.

అడిగేదెవరు.. ఆపేదెవరు ?

ఈనాడు, ఏలూరు, న్యూస్‌టుడే-నూజివీడు పట్టణం

వైకాపా అయిదేళ్ల పాలనలో నూజివీడు ట్రిపుల్‌ఐటీలో నిర్లక్ష్యం గూడుకట్టుకుంది. నాయకులకు లబ్ధి చేకూర్చేందుకు కొందరు అధికారులు అడ్డగోలుగా వ్యవహరించారు. మనల్ని అడిగేదెవరు ఆపేదెవరు అన్నట్లు నిర్ణయాలు తీసుకున్నారు. ప్రభుత్వ సొమ్ము నాయకుల పాలు చేశారు.

డ్రెయినేజీ వ్యవస్థకు అడ్డు 2008లో నూజివీడులో ట్రిపుల్ ఐటీ ప్రారంభించారు. ఇక్కడే శ్రీకాకుళం ప్రాంగణం కూడా ఉంటుంది. మొత్తం మీద 7వేల మంది పైగా విద్యార్థులుంటారు. అధ్యాపకులు సైతం అక్కడే నివాసం ఉంటారు. ఇంత వ్యవస్థ ఉన్నా డ్రెయినేజీ సదుపాయం మాత్రం లేదు. పురపాలక సంస్థ నిర్వహిస్తున్న పట్టణ డ్రెయినేజీలోకి అనుసంధానం చేసేందుకు రూ.2.8 కోట్ల అంచనా వ్యయంతో టెండర్లు పిలిచారు. గుత్తేదారులు ఎవరూ ముందుకు రాకుండా ఓ వైకాపా నేత గత అయిదేళ్లుగా కాళ్లడ్డు పెడుతూనే ఉన్నారు.

రూ.కోట్ల కుంభకోణం గత 16 ఏళ్లుగా డ్రెయినేజీ నిర్వహణకు టెండరు ద్వారా గుత్తేదారులను ఎంపిక చేస్తున్నారు. ఎస్టీపీ ట్యాంకులో ఉన్న డ్రెయినేజీ వ్యర్థాలను బయటికి తరలిస్తున్నారు. దీన్ని స్థానిక వైకాపా నేత కొంగు బంగారంలా మార్చుకున్నారు. తనకు అనుకూలమైన వారికి కాంట్రాక్టు కట్టబెట్టించి నెలకు రూ.లక్షల్లో కమీషన్లు కొట్టేశారు. డ్రెయినేజీని పురపాలికలో అనుసంధానం చేస్తే మెక్కేందుకు అవకాశం ఉండదు. అందుకే ఆ ప్రక్రియ ముందుకు వెళ్లనివ్వలేదు. గత వైకాపా పాలనలో 7 సార్లు టెండర్లు పిలిచినా ఎవర్నీ రాకుండా వ్యవహారం నడిపించారు. ఇప్పటి వరకు కేవలం డ్రెయినేజీ నిర్వహణకు రూ.20 కోట్లకు పైగా గుత్తేదారులకు చెల్లించారు. రూ.2.8 కోట్లతో పూర్తయ్యే పని చేయక పోవటంతో రూ.20 కోట్లు పక్కదారి పట్టాయి.


ట్రిపుల్‌ఐటీలో ఎస్టీపీ ప్లాంట్

⇨ డ్రెయినేజీ నిర్వహణ ముసుగులో మంత్రాంగం
⇨ వైకాపా నేతలకు భారీగా లబ్ధి



తలుపులే తీయలేదు న్యాక్ తనిఖీల నేపథ్యంలో గత డిసెంబరులో రూ.18 లక్షలతో వ్యాయామశాల ఏర్పాటు చేశారు. నిబంధనల ప్రకారం ఏడాది వరకు వారెంటీ ఉంది. అందులో ఏ పరికరాలు పోయినా మరమ్మతులు చేస్తారు. వీలుకాకుంటే కొత్తవి ఏర్పాటు చేస్తారు. అధికారుల నిర్లక్ష్యంతో 9 నెలల నుంచి జిమ్ తలుపులు కూడా తెరవలేదు. విమర్శలు వస్తున్నాయని తాజాగానే తెరిచారు. మరో మూడు నెలల్లో గడువు ముగియనుంది.

అంతా మా ఇష్టం వైకాపా పాలనలో ట్రిపుల్‌ఐటీ అధికారుల్లో నిర్లక్ష్యం పరాకాష్టకు చేరుకుంది. వైకాపా నేతకు ప్రాంగణంలోనే ఫుడ్ కోర్టు అప్పగించారు. అద్దె బకాయిలు దాదాపు రూ.60 లక్షలకు చేరినా వసూలు చేయలేదు. గడువు ముగిసినా ఏడాదిన్నర పాటు అనధికారికంగా వ్యాపారం చేయించారు. ప్రభుత్వం మారినా ఇప్పటికీ బకాయిలు చెల్లించలేదు. ఇలాంటి తార్కాణాలు గత అయిదేళ్లలో కోకొల్లలు. అధికారులు నేతల చేతుల్లో కీలు బొమ్మలుగా మారి పోయారు. వారికి లబ్ధి చేకూర్చే పనులు తప్ప విద్యార్థులకు ఉపయోగపడే పనులు మచ్చుకైనా కానరావు. దీనిపై డైరెక్టర్ అమరేంద్ర మాట్లాడుతూ.. ప్రాంగణంలో సమస్యలన్నీ పరిష్కరిస్తామని తెలిపారు.

నేటి నుంచి టెట్

భీమవరం పట్టణం, న్యూస్‌టుడే: ఉపాధ్యాయ అర్హత పరీక్షలు(టెట్) పశ్చిమగోదావరి జిల్లాలో శనివారం ప్రారంభం కానున్నాయి. భీమవరంలో డీఎన్నార్ ఇంజినీరింగ్, డీఎన్నార్ అటానమస్, తాడేపల్లిగూడెంలో శ్రీవాసవీ ఇంజినీరింగ్ కళాశాలల్లో ఏర్పాటు చేసిన మూడు కేంద్రాల్లో ఈ నెల 5, 6, 7, 13, 19, 20 తేదీల్లో ఆన్‌లైన్లో ఈ పరీక్షలు జరుగుతాయి.

రూ.5 కోట్లు పోసి.. గాలికి వదిలేసి!

భీమవరం అర్బన్, న్యూస్‌టుడే: భీమవరం పట్టణ పరిధిలో రాయలం క్లోజ్డ్ డ్రెయిన్ ఇది. గతంలో ఓపెన్ డ్రెయిన్‌గా ఉన్న సమయంలో దీని నుంచి తీవ్ర దుర్గంధం వెలువడేది. సమీప నివాసితులు నిత్యం నరకం అనుభవించేవారు. ఈ సమస్యకు పరిష్కారం చూపేందుకు 2012లో డెల్టా ఆధునికీకరణలో భాగంగా 780 మీటర్ల మేర రూ.5 కోట్ల వ్యయంతో దీనిని క్లోజ్డ్ డ్రెయిన్‌గా మార్చారు. అధునాతన సాంకేతిక పరిజ్ఞానంతో దిగువన గోడలు, పైన శ్లాబుతో దీనిని అత్యంత పటిష్ఠంగా నిర్మించారు. తరువాత దీని నిర్వహణకు గాలికి వదిలేయడంతో డ్రెయిన్‌కు ఇరువైపులా ఆక్రమణలు పెరిగిపోయాయి. కొందరు వివిధ రకాల నిర్మాణాలు చేపట్టారు. మరోపక్క వ్యర్థాలను తెచ్చి ఇక్కడ వేస్తుండంతో పైభాగంలో నీరు నిలిచి నిర్మాణం క్రమంగా దెబ్బతింటుంది. త్వరలోనే ఆక్రమణలు తొలగించి ఇరు వైపులా కంచె వేయిస్తామని డ్రెయిన్ల శాఖ ఏఈ ప్రకాశ్ చెప్పారు.



ట్రైకార్ ఛైర్మన్‌గా బాధ్యతల స్వీకరణ

కొయ్యలగూడెం గ్రామీణ, న్యూస్‌టుడే: ట్రైకార్ ఛైర్మన్‌గా తెదేపా పోలవరం నియోజకవర్గ కన్వీనరు బొరగం శ్రీనివాసులు శుక్రవారం బాధ్యతలు చేపట్టారు. విజయవాడలోని గిరిజన సంక్షేమ శాఖ కమిషనర్ కార్యాలయం వద్ద ప్రత్యేక పూజల అనంతరం పదవీ ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా శ్రీనివాసులును ఏలూరు ఎంపీ పుట్టా మహేశ్‌కుమార్, దెందులూరు, పోలవరం శాసనసభ్యులు చింతమనేని ప్రభాకర్, చిర్రి బాలరాజు, తెదేపా ఏలూరు జిల్లా అధ్యక్షుడు గన్ని వీరాంజనేయులు, మాజీ మంత్రి పీతల సుజాత, పోలవరం ఏఎంసీ మాజీ అధ్యక్షుడు పారేపల్లి రామారావు తదితరులు పుష్పగుచ్ఛాలు అందించి అభినందనలు తెలిపారు.


శ్రీనివాసులును అభినందిస్తున్న ఎంపీ మహేశ్‌కుమార్ తదితరులు

ఇసుక రేవుల పరిశీలన

ఈనాడు కథనానికి స్పందన

పాలకొల్లు, యలమంచిలి, న్యూస్‌టుడే: ఇసుక అక్రమ తవ్వకాలపై 'వదిలేస్తే కాసులు.. పట్టిస్తేనే కేసులు' శీర్షికతో ఈ నెల 3న 'ఈనాడు'లో ప్రచురితమైన కథనానికి రెవెన్యూ అధికారులు స్పందించారు. యలమంచిలి తహసీల్దార్ గ్రంధి పవన్‌కుమార్ యలమంచిలి మండలంలోని గోదావరి తీరంలో ఉన్న రేవుల్లో గురు, శుక్ర వారాల్లో తనిఖీలు నిర్వహించారు. రాత్రి వేళల్లో అక్రమంగా తవ్వకాలు చేపడితే కఠిన చర్యలు తీసుకుంటామని వీఆర్వోలను హెచ్చరించారు.



ప్రణాళికతో సమగ్ర ప్రగతి

● గ్రామసభలతో రీసర్వే సమస్యలకు పరిష్కారం
● ఆక్వారంగ అభివృద్ధికి కృషి
● 'న్యూస్‌టుడే'తో సంయుక్త కలెక్టర్ రాహుల్ కుమార్‌రెడ్డి

ముఖాముఖి

భీమవరం కలెక్టరేట్, న్యూస్‌టుడే: జిల్లాను అభివృద్ధి పథంలో నిలిపేందుకు తన వంతు కృషి చేస్తానని సంయుక్త కలెక్టర్ రాహుల్ కుమార్‌రెడ్డి తెలిపారు. ఆయన జిల్లాకు వచ్చి కొద్ది రోజులే అయినా అధికారులను సమన్వయం చేసుకుంటూనే క్షేత్ర స్థాయిలో పర్యటిస్తూ ఎక్కువ సమయం ప్రజలతో మమేకమవుతున్నారు. ఆయనను 'న్యూస్‌టుడే' పలకరించింది. ఈ సందర్భంగా జరిగిన ముఖాముఖిలో ఆయన పలు అంశాలపై ఇలా మాట్లాడారు.



● రీ సర్వేకు గతంలో తక్కువ సమయం ఇచ్చి ఎక్కువ విస్తీర్ణం రీ సర్వే చేయమనడంతో చాలా చోట్ల తప్పులు దొర్లినట్లుగా తెలుస్తోంది. నిబంధనల ప్రకారం ఒక బృందం రోజుకు 20 ఎకరాలు మాత్రమే సర్వే చేయాలి. గతంలో జరిగిన రీ సర్వే రద్దు కాదు. గతంలో బయటపడ్డ సమస్యల్ని ప్రణాళికాబద్ధంగా గ్రామ సభలు నిర్వహించి మరీ పరిష్కరించనున్నాం. ముఖ్యంగా గతంలో కొంత మంది రైతులకు కలిపి సంయుక్త ఎల్‌పీఎంలు ఇవ్వడంతో సమస్య ఏర్పడింది. త్వరలోనే ఒక్కో రైతుకు ఒక్కో ఎల్‌పీఎంలు ఇవ్వనున్నాం. రెవెన్యూ సదస్సులు ఎప్పుడు జరిగినా వాటిని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి. ఇంకా జరగాల్సి ఉన్న గ్రామాల్లో రీ సర్వే కూడా జరుగుతుంది.

రహదార్ల వ్యవస్థ మెరుగుకు... లోసరి వద్ద ఉన్న 216 తీర ప్రాంతీయ జాతీయ రహదారి నుంచి భీమవరం మీదుగా తాడేపల్లిగూడెంలోని జాతీయ రహదారికి కలిసేలా ప్రస్తుతం ఉన్న రహదారిని అభివృద్ధి చేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది. గతంలో కొన్ని ప్రతిపాదనలు జరిగినా కొత్తగా ప్రతిపాదన రూపొందిస్తున్నాం. త్వరలోనే దాన్ని ప్రభుత్వ స్థాయికి తీసుకెళ్లి దాన్ని పరిష్కరించేందుకు వంద శాతం కృషి చేస్తా. జిల్లాలో రహదారి వ్యవస్థను పూర్తిగా అభివృద్ధి చేసేందుకు ప్రయత్నిస్తా.

వారానికి రెండు చొప్పున.. నిషేధిత జాబితాలో పొరపాటున చేరిన భూముల సమస్యల్ని పరిష్కరించడంపై దృష్టి సారిస్తున్నాం. నేను వచ్చాక అలాంటివి 15 వరకు ఫిర్యాదులొచ్చాయి. అటువంటి వాటిని వారానికి రెండు చొప్పున అయినా పరిష్కరించాలన్నది లక్ష్యంగా పెట్టుకున్నాం. జరిగిన పొరపాటును సరి చేయాల్సిన అవసరం ఉంది. దాని వల్ల ప్రజలు ఇబ్బంది పడకూడదు.

పరిశీలనలో రాయితీలు



జిల్లాలో ఆక్వా రంగం బాగా విస్తరించి ఉంది. ఆ రంగం అభివృద్ధికి మా వంతు ప్రణాళికలు తయారు చేస్తున్నాం. ఆక్వా జోన్లతో సంబంధం లేకుండా పదెకరాల్లోపు చేపలు, రొయ్యలు సాగు చేస్తున్న రైతులందరికీ విద్యుత్తు రాయితీ ఇవ్వాలనే అంశం ఇంకా ప్రభుత్వ స్థాయిలో ఉంది.

దుకాణాల రేషనలైజేషన్ లక్ష్యంతో..

● పీడీఎస్ బియ్యం అక్రమంగా రవాణా చేస్తే సహించేది లేదు. తరచూ దాడులు నిర్వహిస్తున్నాం. ఇటీవల నేను భీమవరంలో రెండు దుకాణాలను సీజ్ చేయడం జరిగింది. ఈ నెలాఖరు నాటికి దుకాణాల రేషనలైజేషన్ పూర్తి చేసే లక్ష్యంతో ముందుకు సాగుతున్నాం. పల్లెల్లో 450-500, పట్టణాల్లో 550-600, నగరాల్లో 800 వరకు కార్డులు ఉండేలా దుకాణాలను ఏర్పాటు చేయనున్నాం. ఆ తర్వాత కొత్త డీలర్ల నియామకం చేపడతాం. కొత్త రేషన్ కార్డుల జారీపై ఇంకా ప్రభుత్వం నుంచి ఎలాంటి మార్గదర్శకాలు మాకు రాలేదు.

ప్రోత్సాహమస్తు

- ఈ నెల నుంచే పెంచిన సాయం వర్తింపు
- ఉమ్మడి జిల్లాలో 281 దేవాలయాలకు లబ్ధి

పాలకొల్లు, న్యూస్‌టుడే: ఆదాయం లేని దేవాలయాలకు దూప దీప నైవేద్య సాయాన్ని రూ.5 వేల నుంచి రూ. 10 వేలకు పెంచుతూ కూటమి ప్రభుత్వం జారీ చేసిన ఉత్తర్వులతో సర్వత్రా హర్షం వ్యక్తమవుతోంది. ఉమ్మడి జిల్లాలో ఉన్న 281 దేవాలయాలకు ఈ పెంపు వర్తిస్తుంది. ఉమ్మడి జిల్లాలో దేవాదాయ శాఖ పరిధిలో ఒకటో రెండో ఆలయాలుంటే చిన్న ఆలయాలు పదుల సంఖ్యలో ఉన్నాయి. వీటికి ఎటువంటి ఆదాయ వనరులు లేకపోవడంతో స్థానికులే కమిటీలుగా ఏర్పడి అర్చకులను ఏర్పాటు చేస్తున్నారు. అదికూడా లేక మరికొన్ని చోట్ల ఆలయాలకు సంబంధించిన పండగలకు మాత్రమే అర్చకులను పెట్టి ఉత్సవాలను నిర్వహిస్తున్నారు. ఆలయాలకు శిఖర ప్రతిష్ఠ చేసిన వాటికి కచ్చితంగా నిత్యం దూప దీప నైవేద్యాలు పెట్టాలనే ఆచారం ఉండటంతో స్థానికంగా అందుబాటులో ఉన్న అర్చకులే ఏదో ఒక సమయంలో వచ్చి ఆయా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఇక మీదట ఆయా అర్చకులను కూడా ప్రోత్సహించాలని ప్రభుత్వం భావిస్తోంది. ప్రస్తుతం పెంచిన సాయం రూ.28.10 లక్షలు నెలనెలా అర్చకుల ఖాతాలకే జమ కానుంది.

	● పెంపు వర్తిస్తున్న దేవాలయాలు	● ప్రైవేటు దేవాలయాలు
పశ్చిమ	122	1442
ఏలూరు	159	1150



ప్రైవేటులో సైతం


ఉమ్మడి జిల్లాలో ప్రైవేటు నిర్వహణలో సుమారు 2,592 చిన్న చిన్న ఆలయాలు ఉన్నాయి. వీటికి కూడా ప్రోత్సాహం అందించాలని దేవాదాయ శాఖ ప్రతిపాదనలు చేసింది. దీనిపై ఎటువంటి నిర్ణయం వెలువడుతుందోనని ఆయా ఆలయాలకు చెంది కమిటీలు ఎదురుచూస్తున్నాయి.

9ఏళ్ల తర్వాత

2015లో తెదేపా హయాంలో ఈ సాయాన్ని రూ. 2,500 నుంచి రూ. 5 వేలకు పెంచారు. తర్వాత వచ్చిన వైకాపా ప్రభుత్వం అయిదేళ్లలో పైసా కూడా పెంచలేదు. పెరిగిన ధరలతో రూ.5 వేలకు ఆలయంలో అర్చకుడు అన్నీ తానై సమకూర్చుకోవాలంటే అయ్యే పనికాదని గ్రహించిన కూటమి ప్రభుత్వం తాజా పెంపునకు శ్రీకారం చుట్టింది. దీనిపై దేవాదాయశాఖ సహాయ కమిషనర్ ఇ.వి. సుబ్బారావు స్పందిస్తూ ఉత్తర్వుల ప్రకారం జిల్లాలో గతం నుంచి నైవేద్య సాయం అందుతూ దేవాదాయ శాఖ రిజిస్ట్రేషన్ చేసుకున్న అల్పాదాయ దేవాలయాలకు పెంపు వర్తిస్తుందన్నారు. ప్రైవేటు ఆలయాలకు ప్రోత్సాహం నిమిత్తం ప్రతిపాదనలు చేసినట్లు చెప్పారు. పశ్చిమలో వేదం నేర్చుకున్న 44 మంది పండితులకు నిరుద్యోగ భృతి కోరుతూ నివేదిక అందించామన్నారు.



పేరుపాలెం బీచ్‌లో గూళ్లు కడుతున్న చిన్నారులు



గుర్రపుస్వారీ చేస్తున్న యువకుడు

ఉల్లాసంగా.. ఉత్సాహంగా!

దసరా సెలవుల నేపథ్యంలో సందర్శకులతో పేరుపాలెం బీచ్ సందడిగా మారింది. సాగరతీరంలో చిన్నారులు గుజ్జెనగూళ్లు కడుతూ కేరింతలు కొట్టారు. యువకులు గుర్రపుస్వారీ చేశారు. అలల్ని నడుమ చరవాణుల్లో స్వీయచిత్రాలు తీసుకుంటున్నారు. ఒకప్పుడు శని, ఆదివారాల్లో సందడిగా కనిపించే బీచ్ సెలవుల కారణంగా రోజూ పర్యాటకులతో కళకళలాడుతోంది. శుక్రవారం కనిపించిన చిత్రాలివి.

- ఈనాడు, నరసాపురం

ట్రాఫిక్‌లో అంబులెన్స్!



భీమవరం నుంచి మొగల్తూరు వెళ్లే రోడ్డులో నిత్యం ట్రాఫిక్ ఇబ్బందులు తప్పడం లేదు. అసలే ఇరుకు రహదారి.. ఆపై దుకాణాల ముందు వాహనాలను పార్కు చేస్తుండటంతో ఎదురెదురుగా రెండు వాహనాలొస్తే తప్పించుకునే వీలులేకుండా పోతోంది. దీంతో తరచూ వాహనదారులు ఇబ్బంది పడుతున్నారు. అధికారులు పరిశీలించి రహదారిని విస్తరించాలని స్థానికులు కోరుతున్నారు. శుక్రవారం ట్రాఫిక్‌లో అంబులెన్స్ ఇరుక్కున్న దృశ్యమిది. - ఈనాడు, భీమవరం

తాడేపల్లిగూడెం పురపాలక సంఘము

ఆర్.ఓ.సి.నెం.492/2024/ఎ1, తేదీ:01-10-2024

టెండర్ కం ఆక్షన్ నోటీసు

తాడేపల్లిగూడెం పురపాలక సంఘమునకు సంబంధించి 2024-25 ఆర్థిక సంవత్సరమునకు గాను బ్రహ్మానందరెడ్డి మార్కెట్ మరియు రోడ్డు మార్జిన్లలో ఆశీలు వసూలు చేసుకును హక్కు నిమిత్తము ది.09-10-2024, బుధవారము, మధ్యాహ్నం 02.00 గంటలకు ఈ పురపాలక సంఘ కార్యాలయము నందు టెండరు కం ఆక్షన్ నిర్వహించబడును.

సదరు టెండరు కం ఆక్షన్‌లో పాల్గొనదలచిన వారు ఈ దిగువ షరతులకు లోబడి వేలంపాటలో పాల్గొనవలెను.

వరుస సంఖ్య	వేలం వివరము	వేలం నందు కట్టవలసిన డిపాజిట్ రూ.	వేలం నందు చెల్లించవలసిన స్టాంపు డ్యూటీ మరియు అగ్రిమెంట్ చార్జెస్ రూ.	వేలం నందు దాఖలు పరచవలసిన సాల్వెన్సీ సర్టిఫికెట్ విలువ రూ.
1	2024-25 సంవత్సరమునకు సంబంధించి అనగా ది.01-04-2024 నుండి 31-03-2025 వరకు శ్రీ బ్రహ్మానందరెడ్డి మున్సిపల్ డైలీ & వారాంతపు మార్కెట్ మరియు రోడ్డు మార్జిన్‌ల యందు ఆశీలు వసూలు చేసుకును హక్కు	రూ. 8,00,000/-	రూ. 2,00,000/-	రూ. 25,00,000/-

1.టెండరు కం ఆక్షన్‌లో హెచ్చు పాటదారు పేరు పాట కొట్టి వేయబడిన తర్వాత తిరిగి వేలం ఎక్కువ పాటకు పాడగలమని దాఖలు చేయబడిన టెండర్లు స్వీకరించబడవు. 2. టెండరు కం ఆక్షన్‌ను ఏ కారణము తెలుపకనే అంగీకరించుటకు గాని నిరాకరించుటకు గాని ఎగ్జిక్యూటివ్ అధికారి వారికి పురపాలక సంఘమునకు అధికారం కలిగి ఉన్నది. 3. టెండరు కం ఆక్షన్‌లో పాల్గొనదలచినవారు పాట తేదీనకు రెండు రోజులు ముందుగా సాల్వెన్సీ ధ్రువపత్రము కార్యాలయమునకు సమర్పించవలెను. 4. ఇతర వివరముల కొరకు కార్యాలయము పనిచేయువేళలలో రెవిన్యూ విభాగం నందు తెలుసుకోవలసినదిగా తెలియజేయడమైనది.

సం/- **కమిషనరు,** తాడేపల్లిగూడెం పురపాలక సంఘము

SBI స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

SME భీమవరం (18200) బ్రాంచ్, కోస్టల్ సిటీ సెంటర్ ఎదురుగా, ఉండి రోడ్డు, భీమవరం - 534202, పశ్చిమ గోదావరి జిల్లా, ఆంధ్రప్రదేశ్. ఇ - మెయిల్ : sbi.18200@sbi.co.in, ఫోన్ : 08816 231833

స్వాధీనతా ప్రకటన

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 లోని రూల్ 8(1) ప్రకారం

పక్షపాతం లేకుండా / ఆక్ డ్యూతో రిజిష్టర్డు పోస్ట్

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 ప్రకారము **స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా** యొక్క అధీకృత అధికారి అయిన ఈ దిగువ సంతకందారు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్సు 2002 నందలి సెక్షన్ 13(12)కు అనుబంధమైన రూలు 3 ప్రకారము సంక్రమించిన అధికారములతో **ఋణగ్రహీతలు/హామీదారులు: మెస్సర్స్ విష్ణుప్రియ ఆక్వా ఫీడ్స్,** డి.నెం. 3-6-3, టౌన్ రైల్వే స్టేషన్ రోడ్డు, భీమవరం - 534202, పశ్చిమ గోదావరి జిల్లా, ఆంధ్రప్రదేశ్. **శ్రీ నడింపల్లి వెంకట సత్య సుబ్బరాజు, తండ్రి : శ్రీ నడింపల్లి సూరపరాజు,** ఫ్లాట్ నెం.ఇ1, శేషాద్రి టవర్స్, శివరావుపేట, భీమవరం - 534202, పశ్చిమ గోదావరి జిల్లా, ఆంధ్రప్రదేశ్. **శ్రీమతి నడింపల్లి జగన్మాత, భర్త : శ్రీ నడింపల్లి వెంకట సత్య సుబ్బరాజు,** ఫ్లాట్ నెం.ఇ1, శేషాద్రి టవర్స్, శివరావుపేట, భీమవరం - 534202, పశ్చిమ గోదావరి జిల్లా, ఆంధ్రప్రదేశ్ వారు **తేది. 28.07.2024** నాటికి చెల్లించవలసిన బకాయి **రూ.6,50,91,538/-** (అక్షరాల ఆరు కోట్ల యాభై లక్షల తొంభై ఒక్క వేల ఐదు వందల ముప్పై ఎనిమిది రూపాయలు మాత్రమే) + **తేది.29.07.2024** నుండి ఒప్పంద రేటు ప్రకారం తదుపరి వడ్డీ మరియు సంభవనీయ ఖర్చులు, కాస్ట్స్, ఛార్జీలు, మొ॥నవి., నోటీసు తేది నుండి 60 రోజులలోగా చెల్లించవలసినదిగా **తేది. 29-07-2024**న డిమాండ్ నోటీసు జారీ చేయబడినది.

పైన పేర్కొన్న డిమాండ్ నోటీసులు జారీ చేసిన తరువాత, ఋణగ్రహీతలు/హామీదారులు బకాయి సొమ్మును తిరిగి చెల్లించుటలో విఫలమైనందున ఈ దిగువ సంతకందారు సదరు చట్టములోని సెక్షన్ 13 సబ్ సెక్షన్ (4)కు అనుబంధమైన సదరు సెక్యూరిటీ ఇంటరెస్ట్ ఎన్‌ఫోర్స్‌మెంట్ రూల్సు, 2002 నందలి రూలు 8 ప్రకారము దిగువ పేర్కొన్న ఆస్తిని **తేది.30-09-2024**న స్వాధీనత తీసుకోవడమైనదని ప్రత్యేకంగా ఋణగ్రహీతలు, హామీదారులు మరియు సాధారణ ప్రజానీకమునకు ఇందుమూలముగా తెలియజేయడమైనది.

ఈ ఆస్తి విషయమై ఎవరు ఎటువంటి లావాదేవీలు జరుపరాదని, ఎటువంటి లావాదేవీలైనా చెల్లించవలసిన బకాయి **తేది. 28.07.2024** నాటికి **రూ.6,50,91,538/-** (అక్షరాల ఆరు కోట్ల యాభై లక్షల తొంభై ఒక్క వేల ఐదు వందల ముప్పై ఎనిమిది రూపాయలు మాత్రమే) + **తేది.29.07.2024** నుండి ఒప్పంద రేటు ప్రకారం తదుపరి వడ్డీ మరియు సంభవనీయ ఖర్చులు, కాస్ట్స్, ఛార్జీలు, మొ॥నవి., **స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా** వారి ఛార్జీకి లోబడి వుండునని ప్రత్యేకించి ఋణగ్రహీతలు/హామీదారులు మరియు సాధారణ ప్రజానీకానికి హెచ్చరించడమైనది.

SARFAESI చట్టం సెక్షన్ 13 యొక్క సబ్ సెక్షన్ (8) యొక్క నిబంధనల ప్రకారం ఋణగ్రహీత/హామీదారులు తమ తనఖా ఆస్తులను విడిపించుకోవడానికి ఉన్న కాలవ్యవధిని వినియోగించడమునకై శ్రద్ధ వహించవలెను. "సెక్యూర్డ్ క్రెడిటార్ యొక్క మొత్తం బకాయిలు, అతను చేసిన అన్ని ఖర్చులు, ఛార్జీలు మరియు ఖర్చులతో పాటు, పబ్లిక్ వేలం లేదా పబ్లిక్ నుండి కొటేషన్లు లేదా సెక్యూర్డ్ ఆస్తులను లీజు, కేటాయింపు లేదా అమ్మకం ద్వారా లేదా ప్రైవేట్ ఒప్పందం" ద్వారా బదిలీ చేయడానికి టెండర్‌ను ఆహ్వానించే నోటీసు ప్రచురణ తేదీకి ముందు ఎప్పుడైనా సెక్యూర్డ్ క్రెడిటార్‌కు టెండరు చేయబడుతుంది. 1. సెక్యూర్డు ఆస్తులు సెక్యూర్డ్ క్రెడిటార్ ద్వారా లీజు, కేటాయింపు లేదా అమ్మకం ద్వారా బదిలీ చేయబడవు. మరియు 2. ఒకవేళ, ఈ సబ్ సెక్షన్ క్రింద అటువంటి మొత్తాన్ని టెండర్ చేయడానికి ముందు, లీజు లేదా అసైన్‌మెంట్ లేదా ఆస్తుల విక్రయం ద్వారా బదిలీ చేయడానికి సెక్యూర్డ్ క్రెడిటార్ ఏదైనా చర్య తీసుకున్నట్లయితే, అటువంటి సెక్యూర్డ్ క్రెడిటార్ లీజు లేదా అసైన్‌మెంట్ లేదా సెక్యూర్డ్ ఆస్తుల విక్రయం ద్వారా బదిలీ చేయడం కోసం తదుపరి చర్యలు తీసుకోరు.

బ్యాంక్ ఎక్స్‌క్లూజివ్ ఛార్జ్ క్రింద గల ఆస్తుల వివరణ

ఆస్తి నెం.1: ఆంధ్రప్రదేశ్, పశ్చిమ గోదావరి జిల్లా, కాళ్ళ మండలం, పెద అమిరం గ్రామం, ఆర్.ఎస్.నెం.364/1ఎ & 364/1బి లోని ఎ.0.87.1/2 సెంట్లు (4235 చ॥గ॥లు) విస్తీర్ణం గల వ్యవసాయేతర భూమి యావత్తు ఆస్తి భీమవరం డిస్ట్రిక్ట్ రిజిస్ట్రార్స్ ఆఫీసర్ వద్ద తేది.06.09.2005న రిజిష్టరు కాబడిన డాక్యుమెంట్ నెం.5764/2005 ప్రకారం **శ్రీ నడింపల్లి వెంకట సత్య సుబ్బరాజు, తండ్రి : శ్రీ నడింపల్లి సూరపరాజు** గారి పేరున కలదు. **హద్దులు : తూర్పు :** శ్రీ చిటికన మల్లేశ్వరరావు గారి భూమి, **దక్షిణం :** డ్రైనేజీ కాలువ, **పడమర :** శ్రీమతి నడింపల్లి వెంకట సుబ్బలక్ష్మి గారి భూమి, **ఉత్తరం :** శ్రీమతి ముదునూరి కృష్ణ కుమారి గారి భూమి.

ఆస్తి నెం.2: ఆంధ్రప్రదేశ్, పశ్చిమ గోదావరి జిల్లా, కాళ్ళ మండలం, పెద అమిరం గ్రామం, ఆర్.ఎస్.నెం.473/3 & 474/1 లోని 477.24 చ॥గ॥ల విస్తీర్ణం గల ఖాళీ భూమి యావత్తు ఆస్తి భీమవరం డిస్ట్రిక్ట్ రిజిస్ట్రార్స్ ఆఫీసర్ వద్ద తేది.01.06.2015న రిజిష్టర్డు కాబడిన డాక్యుమెంట్ నెం.3650/2015 ప్రకారం **శ్రీమతి నడింపల్లి జగన్మాత, భర్త : శ్రీ నడింపల్లి వెంకట సత్య సుబ్బరాజు** గారికి చెందినది. **హద్దులు : తూర్పు :** 30 అ॥ల వెడల్పు ఉమ్మడి రోడ్డు, **దక్షిణం :** శ్రీమతి నడింపల్లి జగన్మాత (దావాదారు) గారి భూమి, **పడమర:** శ్రీ మంతెన రంగరాజు గారి భూమి, **ఉత్తరం :** శ్రీ పెన్మెత్స సీతా రామరాజు గారి భూమి.

ఆస్తి నెం.3: ఆంధ్రప్రదేశ్, పశ్చిమ గోదావరి జిల్లా, కాళ్ళ మండలం, పెద అమిరం గ్రామం, ఆర్.ఎస్.నెం.473/3 & 474/1 లోని 477.14 చ॥గ॥ల విస్తీర్ణం గల ఖాళీ భూమి యావత్తు ఆస్తి భీమవరం డిస్ట్రిక్ట్ రిజిస్ట్రార్స్ ఆఫీసర్ వద్ద తేది.13.08.2012న రిజిష్టర్డు కాబడిన రెక్టిఫికేషన్ డీడ్ నెం.5465/2012 & తేది.16.07.2012 నాటి డాక్యుమెంట్ నెం.4444/2012 ప్రకారం **శ్రీమతి నడింపల్లి జగన్మాత, భర్త : శ్రీ నడింపల్లి వెంకట సత్య సుబ్బరాజు** గారికి చెందినది. **హద్దులు : తూర్పు :** 30 అ॥ల వెడల్పు ఉమ్మడి రోడ్డు, **దక్షిణం :** శ్రీ మంతెన వెంకటేశ్వర వర్మ & ఇతరులకు చెందిన భూమి, **పడమర:** శ్రీమతి దంతులూరి కృష్ణవేణి & శ్రీమతి గొట్టెముక్క సీతమ్మ గార్లకు చెందిన భూమి, **ఉత్తరం :** శ్రీ మంతెన చోళరాజు గారి ఫ్యామిలీకు చెందిన భూమి.

ఆస్తి నెం.4: ఆంధ్రప్రదేశ్, పశ్చిమ గోదావరి జిల్లా, కాళ్ళ మండలం, పెద అమిరం గ్రామం, ఆర్.ఎస్.నెం.475/2 లోని 952.73 చ॥గ॥ల విస్తీర్ణంలో డోర్ నెం.5-119తో గల ఖాళీ భూమి యావత్తు ఆస్తి భీమవరం డిస్ట్రిక్ట్ రిజిస్ట్రార్స్ ఆఫీసర్ వద్ద తేది.21.07.2012న రిజిష్టరు కాబడిన డాక్యుమెంట్ నెం.4573/2012 ప్రకారం **శ్రీమతి నడింపల్లి జగన్మాత, భర్త: శ్రీ నడింపల్లి వెంకట సత్య సుబ్బరాజు** గారికి చెందినది. **హద్దులు : తూర్పు :** 30 అ॥ల వెడల్పు ఉమ్మడి రోడ్డు, **దక్షిణం :** శ్రీ దెందుకూరి పెద నాగరాజు & ఇతరులకు చెందిన భూమి, **పడమర:** శ్రీమతి దంతులూరి కృష్ణవేణి & శ్రీ భీమనాధం సోమేశ్వరరావు గార్లకు చెందిన భూమి, **ఉత్తరం :** శ్రీమతి నడింపల్లి జగన్మాత గారికి చెందిన భూమి.

తేది : 30-09-2024, ప్రదేశం : భీమవరం సం/- అధీకృత అధికారి, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

వెంటాడుతున్న ప్లాస్టిక్ భూతం

చెత్తలో సగానికి పైగా పాలిథిన్ వ్యర్థాలే

ఈనాడు డిజిటల్, భీమవరం, అత్తిలి, తణుకు గ్రామీణం, న్యూస్‌టుడే:

ఓ వైపు పర్యావరణానికి .. మరో వైపు ఆరోగ్యానికి ప్రమాదకరంగా మారుతోంది ఒకసారి వాడి పారేసే ప్లాస్టిక్ (ఎస్‌యూపీ). వీటిని పూర్తిగా నిషేధించినా యథేచ్ఛగా ఉపయోగిస్తున్నారు. పశ్చిమగోదావరి జిల్లాలోని అయిదు మున్సిపాలిటీల్లో రోజుకు 272 మెట్రిక్ టన్నుల చెత్త పోగవుతుండగా సగానికి పైగా ప్లాస్టిక్ వ్యర్థాలే ఉంటున్నాయి. పట్టణాలు, పల్లెలు తేడా లేకుండా రహదారులు, డంపింగ్ యార్డుల్లో ప్లాస్టిక్ వ్యర్థాలు పేరుకుపోతున్నాయి. డంపింగ్ యార్డులకు శాశ్వత స్థలాలు కేటాయించకపోవడం, రహదారులు, కాలువలు, నదుల చెంతనే వ్యర్థాలు వేసి కలుషితం చేస్తున్నారు. వీటిని రోడ్లకిరువైపులా, పంట కాలువల్లో పడేస్తున్నారు.

పట్టణం	రోజూ ఉత్పత్తయ్యే చెత్త (టన్నుల్లో)	ప్లాస్టిక్ వ్యర్థాలు
భీమవరం	75	40
పాలకొల్లు	40	20
తణుకు	45	20
తాడేపల్లిగూడెం	80	35
నరసాపురం	32	18



తణుకులోని పంట కాలువ

తనిఖీలు నామమాత్రమే

120 మైక్రాన్ల కన్నా తక్కువ మందం ఉన్న ప్లాస్టిక్‌పై, ఒకసారి వాడి పడేసే (సింగిల్ యూజ్) బాటిళ్లపైన నిషేధం ఉంది. వీటి వినియోగంపై అధికారుల తనిఖీలు నామమాత్రం కావడంతో వినియోగం కొనసాగుతోంది. ఏ దుకాణంలో చూసినా నిషేధిత ప్లాస్టిక్ కవర్లు కుప్పలు తెప్పలుగా వినియోగిస్తున్నారు. అధికారులు అడపాదడపా తనిఖీలు చేసి, జరిమానాలు విధించినా కొన్నిరోజుల తర్వాత వాటి వినియోగం సర్వసాధారణం అవుతోంది. "ప్లాస్టిక్ నానో రేణువులు శరీరంలోని అన్ని అవయవాల్లోకి ప్రవేశించి కణ వ్యవస్థను దెబ్బతీస్తాయి. ప్లాస్టిక్ వస్తువుల్లో తినడం, తాగడం చేయకూడదు." అని డీఎంహెచ్‌వో మహేశ్వరరావు అన్నారు.

రీ సర్వే ప్రాంతాల్లో గ్రామసభలు : జేసీ

భీమవరం కలెక్టరేట్, న్యూస్‌టుడే: జిల్లాలో రీసర్వే జరిగిన 174 గ్రామాల్లో అక్టోబరు 15 నుంచి 30వ తేదీ వరకు గ్రామ సభలు నిర్వహించాలని సంయుక్త కలెక్టర్ రాహుల్‌కుమార్ రెడ్డి ఆదేశించారు. సంబంధిత అధికారులతో ఆయన కలెక్టరేట్ నుంచి శుక్రవారం దూరదృశ్య సమావేశం నిర్వహించారు. ఈ సభల్లో రీసర్వే సంబంధిత ఫిర్యాదులు స్వీకరించి పరిష్కరించాలని సూచించారు. మిగిలిన 119 గ్రామాల్లో సర్వే నిర్వహణ ప్రణాళిక సిద్ధం చేయాలని తహసీల్దార్లకు సూచించారు. ధాన్యం కొనుగోళ్లకు సంబంధించి 20 మండలాల్లో సిబ్బంది, రైస్‌మిల్లర్లకు ఈ నెల 5, 9 తేదీల్లో శిక్షణ కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. గోనె సంచులను మిల్లర్ల నుంచి సేకరించి రైతుసేవా కేంద్రాల్లో సిద్ధంగా ఉంచాలన్నారు. కొత్త రేషన్ దుకాణాల ఏర్పాటుకు ఈ నెల 12వ తేదీలోగా ప్రతిపాదనలు పంపాలని తెలిపారు.

ఆలయ సొమ్ము దుర్వినియోగం చేశారంటూ ఆందోళన

ఈనాడు డిజిటల్ భీమవరం, అత్తిలి గ్రామీణం, న్యూస్‌టుడే : ఆలయ నిర్వహణ, మహోత్సవాలకు ప్రజల నుంచి వసూలు చేసిన చందాలను కొంత మంది దేవాలయ పాలకవర్గ సభ్యులు తమ సొంతానికి వాడుకున్న ఘటనపై స్థానికులు, ఎన్డీయే నాయకులు నిరసన తెలపారు. స్థానికులు, ఎన్డీయే నాయకులు తెలిపిన వివరాలు... అత్తిలి మండలం బల్లిపాడులో మదన గోపాలస్వామి ఆలయానికి 137 ఎకరాలున్నాయి. దీనిపై వచ్చిన సొమ్ము, ప్రజల నుంచి వసూలు చేసిన చందాలతో ఏటా మార్చిలో తీర్థ మహోత్సవం, కల్యాణం నిర్వహిస్తారు. వీటికి సంబంధించిన లెక్కలను కొంత మంది ఆలయ కమిటీ మెంబర్లు తప్పుగా చూపడంపై నిరసన తెలిపారు. గత ఆలయ కమిటీ మెంబర్లుగా పనిచేసిన వైకాపా నాయకులు ఆలయ సొమ్ము సుమారు రూ.20 లక్షలకు లెక్కలు చూపకుండా, తమ సొంతానికి వాడుకున్నారు. "మార్చిలో నిర్వహించిన తీర్థానికి రూ.15 లక్షలు ఖర్చయిందని ముగ్గురు సభ్యులు నా వద్దకొచ్చారు. ఈ ఖర్చుకు సంబంధించి రైతుల నుంచి ముందస్తు మగతా వసూలు చేశామంటూ రశీదులివ్వాలని ఒత్తిడి తెచ్చారు. ఆలయానికి సంబంధించిన ఖర్చులున్నాయంటూ ముఖ్యపెట్టి చెక్కులపై సంతకాలు తీసుకున్నారు. వారి ఒత్తిడి మేరకే బిల్లులు చెల్లించాం. ఈ వ్యవహారంతో నాకు ఎటువంటి సంబంధం లేదు' అని ఈవో హరిబాబు వివరించారు.

శ్రీవారి ఆలయానికి బంగారు తాపడం

ద్వారకాతిరుమల, న్యూస్‌టుడే: దీపక్ నెక్స్‌జెన్ ఫీడ్స్ సంస్థ అందించిన రూ.1,64,19,411 విరాళంతో తయారు చేయించిన బంగారు తాపడాన్ని ద్వారకాతిరుమల శ్రీవారి గర్భాలయంలో శుక్రవారం అమర్చారు. ఈ సందర్భంగా ఆ సంస్థ ఎండీ అడుసుమిల్లి వెంకట సుబ్రహ్మణ్యం, డైరెక్టర్లు.. స్వామి, అమ్మవార్లను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు, పండితులు వారికి స్వామివారి శాలువాలు కప్పి వేదాశీర్వచనం చేసి, తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఆలయ ఛైర్మన్ సుధాకరరావు, అనువంశిక ధర్మకర్త నివృతరావు శ్రీవారి చిత్రపటాలను బహూకరించారు. విరాళానికి సంబంధించిన పత్రాన్ని కంపెనీ ప్రతినిధులు ఆలయ ఛైర్మన్‌కు ఇచ్చారు.



విరాళం పత్రాన్ని ఛైర్మన్ సుధాకరరావుకు అందజేస్తున్న దీపక్ నెక్స్‌జెన్ కంపెనీ ప్రతినిధులు

హిందువుల హక్కుల రక్షణకు సంస్థ అవసరం

కాళ్ల, న్యూస్‌టుడే: హిందువుల హక్కుల పరిరక్షణకు ప్రత్యేక సంస్థ ఏర్పాటు చేయాలని అంశంపై మూడున్నరేళ్ల క్రితమే పార్లమెంటులో తాను గళం వినిపించానని ఉండి ఎమ్మెల్యే కనుమూరి రఘురామకృష్ణరాజు అన్నారు. పెదఅమిరంలోని తన కార్యాలయంలో ఆయన శుక్రవారం విలేకరులతో మాట్లాడారు. సనాతన ధర్మం గురించి తిరుపతి వేదికగా ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ అద్భుతంగా మాట్లాడారని కితాబిచ్చారు. తెదేపా, జనసేన ఎంపీలంతా కలిసి హిందూ ధార్మిక సంస్థ ఏర్పాటు అవశ్యకతపై పార్లమెంటులో తమ గళం వినిపించాలని కోరారు. శ్రీవారి లడ్డూ ప్రసాదం కల్తీ వ్యవహారంపై అయిదుగురు సభ్యులతో స్వతంత్ర కమిటీ ఏర్పాటు చేసి విచారణ చేపట్టాలని సుప్రీంకోర్టు నిర్ణయించడం అభినందనీయమన్నారు.



మాట్లాడుతున్న ఎమ్మెల్యే రఘురామకృష్ణరాజు

తెలుగు భాష గొప్పదనాన్ని కాపాడుకోవాలి

అనంత శ్రీరామ్

పాలకొల్లు ఆధ్యాత్మికం, న్యూస్‌టుడే: తెలుగు భాష గొప్పదనాన్ని, ఆవశ్యకతను భావి తరాలకు తెలియజేయడమే కాకుండా భాషను కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపైనా ఉందని సినీ గేయ రచయిత చేగొండి అనంత శ్రీరామ్ అన్నారు. పాలకొల్లు పట్టణం క్షత్రియ కల్యాణ మండపంలో రసధుని సాహితీ సంస్థ, క్షత్రియ సంక్షేమ పరిషత్తు ఆధ్వర్యంలో తెలుగు విజయం, సాహిత్య రూపకల్పన కార్యక్రమం శుక్రవారం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగు తీయదనాన్ని ఎప్పటికీ విడదీయలేరన్నారు. నిత్య సన్మార్గ నిర్దేశక సాధనం సాహిత్యం అన్నారు. ఆలోచింపచేయగల శక్తి అవధాన ప్రక్రియకే ఉందన్నారు. సహస్ర అవధాని డాక్టర్‌కడిమిళ్ల వరప్రసాద్ మాట్లాడుతూ తరాలు మారినా తెలుగుభాష విరాజిల్లుతూనే ఉంటుందన్నారు. మేధాశక్తిని ప్రత్యక్షంగా చూపగలిగే శక్తి అవధాని సాహిత్యంతోనే సాధ్యం అన్నారు. పలువురు కవులు తెలుగు సంప్రదాయాలపై మాట్లాడారు. ఆనాటి చరిత్రలను పద్య రూపంలో గీతాలు ఆలపిస్తూ వాటి విలువలను తెలియజేశారు. కవులు అబ్బిరెడ్డి పేరయ్యనాయుడు, బలుసు అపర్ణ, చేగొండి వీరవెంకట సత్యనారాయణమూర్తి, రెడ్డప్ప దవేజీ, సభ్యులు పి. లక్ష్మీనారాయణ, కొట్టు భాస్కరరావు, డాక్టర్ కేఎస్‌పీఎన్ వర్మ, జయదుర్గారావు, యర్రంశెట్టి వెంకటరత్నం తదితరులు ఉన్నారు.



మాట్లాడుతున్న సినీ గేయ రచయిత

సాఫ్ట్‌బాల్ రాష్ట్రస్థాయి పోటీల్లో సత్తా

పెదవేగి, న్యూస్‌టుడే: స్థానిక గురుకుల బాలుర పాఠశాల క్రీడా మైదానంలో పాఠశాలల క్రీడా సమాఖ్య ఆధ్వర్యాన అండర్-19 విభాగంలో శుక్రవారం నిర్వహించిన సాఫ్ట్‌బాల్ రాష్ట్రస్థాయి క్రీడా పోటీల్లో పశ్చిమగోదావరి జిల్లా బాలబాలికలు జట్లు విజేతలుగా నిలిచాయి. మూడ్రోజులపాటు జరిగిన పోటీల్లో రాష్ట్ర వ్యాప్తంగా 420 మంది క్రీడాకారులు పాల్గొన్నారు. పశ్చిమగోదావరి జిల్లాకు చెందిన బాల బాలికల జట్లు విజేతగా నిలవడంతో వారికి గురుకుల పాఠశాలల సమన్వయకర్త ఎన్. భారతి ట్రోఫీలు అందజేసి అభినందనలు తెలిపారు. ఎస్‌జీఎఫ్ ఉమ్మడి జిల్లా కార్యదర్శి కె.జయరాజు, పాఠశాల ప్రిన్సిపల్ ఎం.వెంకటేశ్వరరావు, క్రీడా పోటీల పరిశీలకులు కె.వెంకటేశ్వరరావు, పి.సుబ్బారావు, పీఈటీ గురుమూర్తి, పీడీలు, పీఈటీ, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.



విజేత జట్టు పశ్చిమగోదావరి జిల్లా బాలికల జట్టు

రజక విశ్రాంతి భవనాలు నిర్మించాలి

ఏలూరు అర్బన్, న్యూస్‌టుడే: ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లాలో రజక విశ్రాంతి భవన నిర్మాణాలకు ప్రభుత్వం నిధులు విడుదల చేయాలని రజక జన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సీహెచ్ కట్లయ్య కోరారు. స్థానిక సంఘ భవనంలో శుక్రవారం ఉమ్మడి జిల్లా ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ... రజకుల వృత్తి చెరువులకు సంబంధించిన అద్దెలు నిర్ధారిస్తూ జారీ అయిన జీవోలను అమలు చేయాలన్నారు. ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ రజకుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని ఎన్నికల సమయంలో హామీ ఇచ్చారని, ఆ మేరకు చొరవ చూపాలని కోరారు. సంఘ నాయకులు కె. మురళి, కె.వెంకటేశ్వర్లు, ఎస్. మహాలక్ష్మి, బి.మంగాదేవి, ఆర్. సుబ్బారావు, డి.సుబ్బయ్య, బి.శ్రీనివాస్ పాల్గొన్నారు.

బ్రాయిలర్ ధరలు (కృష్ణాజిల్లా)
(కిలో 1 కి రూ.లలో)

వెన్‌కాబ్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర -120 రిటైల్ ధర 142 చికెన్ విత్ స్కిన్ - 206, చికెన్ స్కిన్‌లెస్ - 234.
అమరావతి పౌల్ట్రీ ఫార్మర్స్ & ట్రేడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర - 128, 137, 148 చికెన్ విత్ స్కిన్ - 250 చికెన్ స్కిన్‌లెస్ - 260.

నకిలీ నోట్లు ఎరజూపి.. రూ.లక్షలు కాజేసి..!

నిందితుడిని అరెస్టు చేసిన పోలీసులు

జంగారెడ్డిగూడెం పట్టణం, న్యూస్‌టుడే: అసలు నోట్లకు బదులుగా రెట్టింపు స్థాయిలో నకిలీవి ఇస్తానని నమ్మబలికి నగదు కాజేసిన వ్యక్తిని పోలీసులు గురువారం రాత్రి అరెస్టు చేశారు. ఎస్సై జబీర్ కథనం మేరకు.. జంగారెడ్డిగూడేనికి చెందిన భద్రా జ్యోతికుమార్.. స్థానిక జేపీ సెంటర్‌లో ఫాస్ట్‌ఫుడ్ సెంటర్ నడుపుతున్నాడు. అతడికి అదే పట్టణానికి చెందిన మద్దిపాటి కల్యాణ్‌తో కొద్ది రోజుల కిందట పరిచయం ఏర్పడింది. నకిలీ నోట్ల చలామణిలో భాగంగా కల్యాణ్.. రెండు రూ.500 నోట్లను మార్చుకోమని జ్యోతికుమార్‌కిచ్చాడు. అవి మారడంతో రూ.45 వేలు అసలు నోట్లు తీసుకుని రూ.95 వేలు నకిలీవి ఇచ్చాడు. అనంతరం మరో రూ.4 లక్షలు తీసుకుని రూ.12 లక్షలు నకిలీవి ఇస్తానని నమ్మబలికి తప్పించుకుని తిరుగుతున్నాడు. నకిలీ నోట్లు ఇవ్వాలంటే కొయ్యలగూడెం మండలం బయ్యనగూడెం దాబా వద్దకు రూ.2 లక్షలు తీసుకురావాలని చెప్పడంతో గత నెల 29న జ్యోతికుమార్ అక్కడకు వెళ్లాడు. డబ్బులు చేతులు మారుతున్న సమయంలో పోలీసులు వస్తున్నారని సైరన్ మోగించి జ్యోతికుమార్ వద్ద ఉన్న నగదు తీసుకుని.. మరో బ్యాగు చేతిలో పెట్టి నిందితుడు, అతడితో పాటు మరికొంతమంది పరారయ్యారు. కొద్దిసేపటి తరువాత బ్యాగు తెరిచి చూడగా.. అందులో తెలుపు రంగు కాగితాలు ఉన్నాయి. మోసపోయినట్లు గుర్తించిన జ్యోతికుమార్ జంగారెడ్డిగూడెం పోలీసులను ఆశ్రయించారు. దీనిపై దర్యాప్తు చేసిన పోలీసులు నిందితుడు కల్యాణ్‌ను అరెస్టు చేసి రిమాండ్‌కు పంపారు.

అత్యాశకు వెళ్లి.. జైలుపాలు

- పురాతన విగ్రహం చోరీ
- అయిదుగురు యువకుల అరెస్టు

టేక్మాల్, న్యూస్‌టుడే: ఇంజినీరింగ్ చదివి జీవితంలో ఉన్నత స్థాయిలో స్థిరపడాల్సిన యువకులు అత్యాశకు పోయి జైలుపాలయ్యారు. జైన విగ్రహాన్ని చోరీ చేసి విక్రయించేందుకు సిద్ధమైన అయిదుగురు యువకులను పోలీసులు అదుపులోకి తీసుకొని విగ్రహాన్ని స్వాధీనం చేసుకున్నారు. తెలంగాణ రాష్ట్రం మెదక్ జిల్లా టేక్మాల్ పోలీస్‌స్టేషన్‌లో జిల్లా ఎస్పీ ఉదయ్ కుమార్‌రెడ్డి శుక్రవారం వివరాలు వెల్లడించారు. ఆచంటకు చెందిన అనువింద్, జగత్, పెద్దపేటకు చెందిన శుభానంద్, కృష్ణా జిల్లా చల్లపల్లి గ్రామానికి చెందిన తేజసాయిబాబు, పామర్రుకు చెందిన మహేశ్‌బాబు హైదరాబాద్‌లో బీటెక్ చదివారు. రాత్రికిరాత్రే డబ్బులు సంపాదించాలని యూట్యూబ్, సామాజిక మాధ్యమాల ఆధారంగా పురాతన దేవాలయాలు గుర్తించారు. వెల్పుగొండలోని గుట్టపై పార్శ్వనాథుని పురాతన విగ్రహం ఉన్న విషయం తెలుసుకున్నారు. జులై 26న ఇక్కడికి చేరుకొని విగ్రహాన్ని తీసుకెళ్లారు. విగ్రహానికి సరైన ధర రాకపోవడంతో అమ్మలేదు. గ్రామస్థుల ఫిర్యాదుతో కేసు నమోదు చేసిన పోలీసులు విచారణ చేపట్టారు. సెల్‌ఫోన్ సిగ్నల్ ఆధారంగా అయిదుగురు నిందితులను పట్టుకున్నారు. విగ్రహాన్ని గ్రామస్థులకు అప్పగించి, నిందితులను రిమాండ్‌కు తరలిస్తున్నట్లు పోలీసులు తెలిపారు. మెదక్ డీఎస్పీ ప్రసన్నకుమార్, అల్లాదుర్గం సీఐ రేణుకరెడ్డి, ఎస్సై రాజేశ్ ఉన్నారు. వెల్పుగొండ మాజీ సర్పంచి నారాయణతో పాటు గ్రామస్థులు ఎస్పీ ఉదయ్ కుమార్‌రెడ్డి డీఎస్పీ, సీఐ, ఎస్సైలను సన్మానించారు.

నెక్ సూచించిన కోడిగ్రుడ్ల ధర

- For the Information of Trade & Industry
- గోదావరి జోన్ ప్లాస్టిక్ ట్రేలో సరఫరా చేసే ఫారం గేటు గ్రుడ్డు ధర రూ. 5.35 పై॥

తణుకు ఆఫీసు: 08819-224254



భీమవరం

● భీమవరం ● ఉండి

కలెక్టర్ ఆదేశాలతో కదలిన యంత్రాంగం

మహదేవపట్నం (ఉండి), న్యూస్‌టుడే: కలెక్టర్ నాగరాణి ఆదేశాలతో అధికార యంత్రాంగం మహదేవపట్నం గ్రామ పరిధి ఉప్పరగూడెం ప్రాంతంపై ప్రత్యేకంగా దృష్టి సారించింది. గత నెల 30న ఉప్పరగూడెం ప్రాంతాన్ని కలెక్టర్ సందర్శించగా తాగునీటి సమస్యను స్థానికులు ఆమె దృష్టికి తీసుకెళ్లారు. దీనిపై కలెక్టర్ స్పందించి గ్రామ కార్యదర్శితో మాట్లాడారు. అన్ని ప్రాంతాలకు స్వచ్ఛమైన నీరందించాలని ఆదేశాలిచ్చారు. మరుసటి రోజు నుంచి ఆ ప్రాంతంలో ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ హరనాథరాజు, సర్పంచి వనిమా నాగ వెంకట సుబ్బలక్ష్మి, కార్యదర్శి పవన్‌కుమార్‌ల నేతృత్వంలో పైపులైన్ల మరమ్మతులు చేపట్టారు. ఉప్పరగూడెం ప్రాంతానికి శివారునున్న నాలుగు వాల్వులను తెరిచి నీటిని బయటకు తోడించారు. తర్వాత క్లోరినేషన్‌తో శుద్ధి చేయించారు.



క్రీడాకారులను సత్కరించిన న్యాయమూర్తులు

న్యాయవాదులకు పతకాలు

భీమవరం పట్టణం, న్యూస్‌టుడే: రాష్ట్రస్థాయి షటిల్ బ్యాడ్మింటన్ పోటీల్లో పతకాలు సాధించిన న్యాయవాదులను భీమవరం బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం సన్మానించారు. రాజమహేంద్రవరంలో గత నెల 28, 29 తేదీల్లో న్యాయవాదుల షటిల్ బ్యాడ్మింటన్ పోటీలు జరిగాయి. ఈ పోటీలో పతకాలు సాధించిన పి.రాధాకిరణ్మయి, బి.సునీత, ఎం.చంద్రశేఖర వంశీ, రాధలను న్యాయమూర్తులు ఎంఏ సోమశేఖర్, బి.అప్పలస్వామి, జి.సురేష్‌బాబు, డి.ధనరాజు, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు వై.న్యూటన్ తదితరులు అభినందించారు.

శుద్ధినీటి సరఫరాకు కృషి

గుమ్ములూరు (ఆకివీడు), న్యూస్‌టుడే: ఆకివీడు మండలం గుమ్ములూరు గ్రామంలో నీటి శుద్ధికి అవసరమైన మైక్రో ఫిల్టర్ ఏర్పాటుకు సర్పంచి కోట అనంతలక్ష్మి, చిన్న దంపతులు శుక్రవారం శంకుస్థాపన చేశారు. రూ.10 లక్షలతో ఈ పనులు చేపట్టినట్లు సర్పంచి తెలిపారు.

గాయత్రీ.. నమోస్తుతే!



వీరవాసరంలో కనకదుర్గమ్మ

భీమవరం ఆధ్యాత్మికం, వీరవాసరం, న్యూస్‌టుడే: దేవీ శరన్నవరాత్రి మహోత్సవాల్లో భాగంగా పలు ఆలయాల్లో అమ్మవారిని శుక్రవారం గాయత్రీదేవి, బాలాత్రిపుర సుందరి అలంకరణల్లో భక్తులకు దర్శనమిచ్చారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు ఆలయాలు భక్తులతో కళకళలాడాయి. పంచారామక్షేత్రం గునుపూడి సోమేశ్వర జనార్దన స్వామి ఆలయంలో పార్వతీమాత, గునుపూడి గ్రామ దేవత ఆదిలక్ష్మి, రాజ్యలక్ష్మి, పోలేరమ్మ ఆలయంలో విశేషపూజలు చేశారు. భీమవరం ఇలవేల్పు మావుళ్లమ్మను ఉండి ఎమ్మెల్యే కనుమూరి రఘురామకృష్ణరాజు దర్శించుకున్నారు. రెస్టుహౌస్‌రోడ్డు శంకరమఠంలో శారదా దేవిని ధనలక్ష్మి రూపంలో అలంకరించి పూజలు నిర్వహించారు. త్యాగరాజ భవనంలో కొలువైన వాసవీమాతకు రూ. 4.5 లక్షల విలువైన వెండి మకరతోరణాన్ని ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు చేతులమీదుగా ఆలయ కమిటీ సభ్యులు అందించారు. ★ వీరవాసరంలోని కనకదుర్గమ్మ ఆలయంలో సామూహికంగా కుంకుమ పూజలు నిర్వహించారు.



భీమవరం: బాలాత్రిపురసుందరి

ఆకివీడు, న్యూస్‌టుడే: ఆకివీడు పుర దేవత పెద్దింట్లమ్మ గాయత్రీ దేవి అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. చినకాపవరం మహాలక్ష్మీపురం, పెదకాపవరం, అయిభీమవరం, చెరుకుమిల్లి తదితర అన్ని గ్రామాల్లోని ఆలయాల్లో, మండపాల్లో అమ్మవార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించారు.



పంచారామ క్షేత్రంలో పార్వతీదేవి

కాళ్ల, న్యూస్‌టుడే: కాళ్లకూరు వేంకటేశ్వరస్వామి ఆలయంలో మహాలక్ష్మి అమ్మవారిని ధాన్యలక్ష్మిగా అలంకరించి సామూహికంగా కుంకుమ పూజలు నిర్వహించారు.

పాలకోడేరు, న్యూస్‌టుడే: మోగల్లులోని భీమేశ్వరస్వామి ఆలయంలో భద్రకాళీ అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించి విశేషపూజలు చేశారు. విస్సాకోడేరు, పాలకోడేరు, శృంగవృక్షం, గొరగనమూడి, గరగపర్రులో అమ్మవారి ఆలయాల్లో మహిళలు కుంకుమ పూజల్లో పాల్గొన్నారు.



మోగల్లు: అలంకరణలో భద్రకాళీమాత



భీమవరం: ధనలక్ష్మి అలంకరణలో..



భీమవరం: మావుళ్లమ్మ దర్శనానికి బారులుతీరిన భక్తులు

బాధ్యతలు చేపట్టిన ఎంపీడీవోలు

భీమవరం గ్రామీణ, న్యూస్‌టుడే: భీమవరం ఎంపీడీవోగా మురళీగంగాధరరావు శుక్రవారం బాధ్యతలు చేపట్టారు. ఆయనకు కార్యాలయ పర్యవేక్షకుడు వీవీఎస్ఎన్ మూర్తి, పంచాయతీ కార్యదర్శులు, సిబ్బంది పుష్పగుచ్ఛాలు అందించి శుభాకాంక్షలు తెలిపారు. గతంలో ఆయన ఇక్కడ ఈవోపీఆర్డీగా పని చేశారు.

ఆకివీడు, న్యూస్‌టుడే: ఆకివీడు ఎంపీడీవోగా డి.సుహాసిని, మండల పరిషత్తు కార్యాలయ ఏవోగా వి.పూర్ణబాబ్జీ శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. ఎంపీడీవో పోడూరు మండలం నుంచి, ఏవో పెనుమంట్ర మండలం నుంచి బదిలీపై ఇక్కడకు వచ్చారు.

ట్రాఫిక్ నియంత్రణకు చర్యలు



నారాయణమూర్తి

భీమవరం పట్టణం, న్యూస్‌టుడే: వాహనాలను రహదారులపై నిలుపుదల చేస్తే చర్యలు తప్పవని భీమవరం ట్రాఫిక్ సీఐ వి.నారాయణమూర్తి స్పష్టం చేశారు. ఆయన పలు అంశాలపై 'న్యూస్‌టుడే' తో మాట్లాడారు. జిల్లా కేంద్రమైన భీమవరానికి వివిధ పనుల నిమిత్తం వచ్చే ప్రయాణికులకు ఇబ్బందులు కలగకుండా ట్రాఫిక్ నియంత్రణకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. కార్లు, ద్విచక్ర వాహనాలను దుకాణాల ఎదుట రహదారిపై నిలుపుదల చేయకుండా వ్యాపారులు చూడాలన్నారు. అన్ని విద్యాసంస్థల వాహనాలు ఒకేసారి పట్టణంలోకి రాకుండా దఫదఫాలుగా వచ్చేలా సూచించామన్నారు. ప్రకాశంచౌక్, అంబేడ్కర్ కూడలి, జువ్వలపాలెం రోడ్డు, బుధవారం మార్కెట్ ప్రాంతాలతో పాటు బస్టాండ్ ప్రాంతాల్లో ట్రాఫిక్ సిబ్బంది పర్యవేక్షణ ఉంటుందన్నారు. భారీ వాహనాలను పట్టణంలోకి రాకుండా బైపాస్‌రోడ్డు మీదుగా మళ్లిస్తున్నట్లు పేర్కొన్నారు.

ప్రమాదకరంగా గుంతలు



ఇటీవల కురిసిన భారీ వర్షాలకు పట్టణంలో రహదారులన్నీ గుంతలమయంగా మారాయి. వాహనాలు వెళ్లే సమయంలో టైర్ల కింద పడిన రాళ్లు ఎగిరి పడుతున్నాయి. శ్రీరామపురంలో లారీ టైరు కింద నుంచి ఎగిరొచ్చిన రాయి ద్విచక్ర వాహనంపై వెళ్తున్న మహిళకు తగలడంతో తీవ్ర గాయమైంది. ఉండిరోడ్డు- జువ్వలపాలెంరోడ్డు కూడలి, శ్రీరామపురంరోడ్డు, పీపీరోడ్డు, దిర్సుమర్రురోడ్డు, బ్యాంకు కాలనీల్లో పరిస్థితి దారుణంగా ఉంది. మరమ్మతులు చేపట్టామని.. పనులు వేగవంతం చేస్తామని ఎంఈ పి.త్రినాథరావు చెప్పారు.

- న్యూస్‌టుడే, భీమవరం పట్టణం

మాలధారులకు అన్నసమారాధన

కుప్పనపూడి (ఆకివీడు), న్యూస్‌టుడే: ఆకివీడు మండలం కుప్పనపూడి శివాలయం వద్ద ఉన్న సామాజిక భవనంలో అయ్యప్ప స్వాములు, వేంకటేశ్వరస్వామి, భవానీ, శివ మాలధారణ భక్తులకు శనివారం నుంచి డిసెంబరు 20వ తేదీ వరకు అల్పాహారం, భిక్ష ఉచితంగా ఏర్పాటు చేయనున్నట్లు గురుస్వామి నూకల రామదాసు తెలిపారు. నిత్యం ఉదయం 7 నుంచి 9 గంటల వరకు అల్పాహారం, 11 గంటల నుంచి భిక్ష సిద్ధం చేస్తామని వివరించారు.

నీటిమట్టాల పెంపునకు చర్యలు

ఉండి, న్యూస్‌టుడే: మండలంలో పలు గ్రామాల్లో చెరువుల్లో నీటిమట్టాలను పెంచేందుకు చర్యలు చేపట్టారు. ఎన్నార్పీఅగ్రహారం చెరువు ప్రక్షాళన తర్వాత గట్లను శుభ్రపరిచి తాజా నీటిని నింపుతున్నట్లు కార్యదర్శి జేవీటీ నాయుడు తెలిపారు. మహదేవపట్నం గ్రామంలో ఇన్‌లెట్ బోదెలో మోటార్లు వేసి మంచినీటిని చెరువులోకి తోడుతున్నామని కార్యదర్శి పవన్‌కుమార్ వివరించారు. ఉండి, పాములపర్రు గ్రామాల్లోని చెరువుల్లోకి ఆయిల్ ఇంజిన్ల ద్వారా నీటిని తోడుతున్నట్లు అధికారులు తెలిపారు.

6న కాపు సంఘాల జిల్లా సదస్సు

గునుపూడి, న్యూస్‌టుడే : విశ్వబలిజ, కాపు, తెలగ, మున్నూరు కాపు, ఒంటరి కులాల సంక్షేమ సంఘాల ఆధ్వర్యంలో ఈనెల 6న ఆదివారం జిల్లా స్థాయి సదస్సును భీమవరం బ్యాంకు కాలనీలో ఉన్న కోపా కల్యాణ మండపంలో నిర్వహిస్తున్నట్లు సంఘం పట్టణశాఖ అధ్యక్షుడు యర్రంశెట్టి హరనాథ్‌రావు, కార్యదర్శి ఆరేటి సత్యనారాయణ తెలిపారు.


APIIC
The Future is Here
ప్రమాణ స్వీకార మహోత్సవ శుభాకాంక్షలు
మాకు ఆప్తులు, శ్రేయోభిలాషులు, జిల్లా తెలుగుదేశం పార్టీ రథసారధులు
శ్రీ మంతెన రామరాజు (కలవపూడి రాంబాబు) గారు
ఆంధ్రప్రదేశ్ ఇండస్ట్రియల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కార్పొరేషన్ చైర్మన్‌గా నియమితులై నేడు ప్రమాణ స్వీకారం చేయుచున్న శుభసందర్భంగా వారికి ఇవే మా ప్రమాణ స్వీకారోత్సవ శుభాకాంక్షలు. వారు భవిష్యత్తులో మరెన్నో ఉన్నత పదవులు చేపట్టాలని మనసారా కోరుకుంటూ...
మంతెన నర్సింహరాజు (పెదనర్సింహం)
కలవపూడి
పిన్నమరాజు శ్రీనివాసరాజు
ఆకివీడు మండల TDP క్లస్టర్-2 ఇన్‌ఛార్జ్
అడ్డాల శివరామరాజు
(కాళ్ళకూరు రాము), Ex. సర్పంచ్
అడ్డాల వెంకట సుబ్బరాజు
(రాజమండ్రి సుబ్బరాజు గారు)
మంతెన చిన నర్సింహరాజు
కలవపూడి
ముదునూరి శివరామరాజు
(కలవపూడి శివ)
భూపతిరాజు వెంకట జగ్గరాజు
సర్పంచ్, ఏలూరుపాడు
మంతెన ఆంజనేయరాజు
(ఏలూరుపాడు అంజి), Ex. సర్పంచ్
అడ్డాల వెంకట రామ్మోహనరాజు
(కాళ్ళకూరు మోహన్)
వేగేశ్న రామకృష్ణంరాజు
(జువ్వలపాలెం రామకృష్ణ)
కంతేటి శ్రీనివాసరాజు
ప్రాతళ్ళమెరక
వేగేశ్న వెంకట సుబ్బరాజు
(కోలనపల్లి రమేష్), Ex. MPTC
చింతలపాటి రాంబాబు
భీమవరం
M.V.బలరామకృష్ణంరాజు
ఉండి
ముదునూరి బంగార్రాజు
సంబూరి వెంకట సత్యనారాయణరాజు
(తాడినాడ సత్తులు)
బుద్దరాజు శ్రీనివాసరాజు
మాజీ సర్పంచ్, చినఅమిరం
గొట్టుముక్కల రామసీత
మాజీ ట్రస్టీ: శ్రీ మావుళ్ళమ్మ అమ్మవారి దేవస్థానం
నల్లపరాజు నీలాద్రిరాజు
కలవపూడి
Ch.దిలీప్ చక్రవర్తి
(SRKR దిలీప్)
కనుమూరి రఘురామ నరసింహరాజు
ఐభీమవరం
అల్లూరి చోళవర్మ
భీమవరం
అడ్డాల వంశీరాజు
కాళ్ళకూరు
మంతెన భగవాన్‌రాజు
కలవపూడి
అడ్డాల వెంకట రామకృష్ణంరాజు
(కాళ్ళకూరు కిట్టు)
సాగిరాజు వెంకట సుబ్బరాజు
మాలవానితిప్ప
నల్లపరాజు వల్లీ నాగరాజు
కలవపూడి
వేగిరాజు జగదీష్
కలవపూడి
పెన్మెత్స సుబ్బరాజు (నాని)
కాళ్ళకూరు
అడ్డాల వెంకట సుబ్బరాజు
(కాళ్ళకూరు సుబ్బడు)
శ్రీ మంతెన రామరాజు గారు
(కలవపూడి రాంబాబు)
చైర్మన్: ఆంధ్రప్రదేశ్ ఇండస్ట్రియల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కార్పొరేషన్
జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు
Ex. MLA

మేమున్నాం.. మీకు తోడుగా.. 10 AM to 1 PM

భీమవరం పట్టణం	:80085 74471	వీరవాసరం	:80085 74475
భీమవరం మండలం	:80085 74533	ఉండి	:80085 74526
ఆకివీడు	:80085 74525	పాలకోడేరు	:80085 74467
కాళ్ల	: 80085 74474		

భీమవరం పట్టణం, న్యూస్‌టుడే

సమస్య: జువ్వలపాలెంరోడ్డులో అడ్డవంతెన పక్కన ఉన్న అయ్యప్ప ఆలయం రోడ్డులో విద్యుత్తు తీగలను పాదులు అల్లుకున్నాయి. తీగలు కిందకు జారి ప్రమాదకరంగా ఉన్నాయి.
- కూనపరాజు బాలాజీరాజు, స్థానికుడు

సమాధానం: వెంటనే పాదులను తొలగించి తీగలను సరిచేయిస్తాం. **- టి.పెద్దిరాజు, విద్యుత్తు ఏఈ**

సమస్య: నర్సయ్యఅగ్రహారంలో పైపులైన్ల మరమ్మతులు తర్వాత కూడా నీరు రహదారిపైకి చేరి వృథా అవుతోంది.
- రామకృష్ణ, ప్రైవేటు ఉద్యోగి

సమాధానం: నీరు వృథాకాకుండా పైపులైన్లకు మరమ్మతులు చేయిస్తాం. **- రవితేజ, పురపాలక ఏఈ**

వ్యర్థాల తొలగింపు

స్పందనకు వందనం

ఉండి, న్యూస్‌టుడే: ఎన్నార్పీఅగ్రహారం చెరువు నుంచి మహదేవపట్నం పంట కాలువ గట్టు వెంబడి పిచ్చి మొక్కలు, చెత్త, వ్యర్థాలు పేరుకుపోయిన తీరుపై సెప్టెంబరు 22న 'ఈనాడు- మేమున్నాం .. మీకు తోడుగా'లో ప్రచురితమైన వార్తకు ఎన్నార్పీఅగ్రహారం కార్యదర్శి జేవీటీనాయుడు, పంచాయతీ పాలకవర్గం స్పందించింది. ఆ ప్రాంతంలో వ్యర్థాల తొలగింపు పనులను ఇటీవల చేయించారు.

మాటల్లోనే ఆగిన సాధికారత..!

అసంపూర్తిగా గ్రామ సమాఖ్య భవన నిర్మాణాలు



వీరవల్లిపాలెం గ్రామంలో నిర్మాణంలో ఉన్న గ్రామ సమాఖ్య భవనం ఇది. గతంలో తెదేపా ప్రభుత్వ హయాంలో ఈ పనులు ప్రారంభించారు. 2019 ఎన్నికల తరువాత రాష్ట్రంలో వైకాపా ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఈ నిర్మాణాలపై దృష్టి పెట్టకపోవడం.. నిధులు విడుదల చేయకపోవడంతో ఎక్కడి పనులు అక్కడే నిలిచిపోయాయి.

భీమవరం వన్‌టౌన్, న్యూస్‌టుడే: మహిళా సాధికారతకు అనేక పథకాలు అమలు చేస్తున్నామని ప్రకటనలు గుప్పించిన గత వైకాపా పాలకులు మహిళా స్వయం సహాయ సంఘాలకు అవసరమయ్యే భవన నిర్మాణాలను గాలికి వదిలేసింది. గత తెదేపా ప్రభుత్వ హయాంలో గ్రామ సమాఖ్య, మండల కేంద్రాల్లో మండల సమాఖ్య భవనాల నిర్మాణానికి శ్రీకారం చుట్టారు. భీమవరం నియోజకవర్గంలోని వీరవాసరం, భీమవరం మండలాల్లో మొత్తం 48 గ్రామ, రెండు మండల సమాఖ్య భవనాల నిర్మాణం చేయాలని నిర్ణయించారు. 2017 నుంచి 2019 మధ్య ఈ పనులు ప్రారంభించారు. తరువాత అధికారంలోకి వచ్చిన వైకాపా ప్రభుత్వం నిధులు మంజూరు చేయకపోవడంతో ఎక్కడి పనులు అక్కడే నిలిచిపోయాయి.



పంజావేమవరంలో ఇలా..

నిధులు ఇలా..

గ్రామ సమాఖ్య భవనాలకు ఉపాధి హామీ నిధులు రూ. 7 లక్షలు, డీఆర్‌డీఏ నుంచి రూ. 6 లక్షల చొప్పున కేటాయించారు. మండల సమాఖ్య భవనాలకు ఉపాధి హామీ, డీఆర్‌డీఏల రూ. 40 లక్షలు విడుదల చేయాలని నిర్ణయించారు.

సంఘాల అభ్యున్నతికి..

స్వయం సహాయక సంఘాల సభ్యులు సమావేశాలు, వృత్తి నైపుణ్య, ఇతర శిక్షణ తరగతుల నిర్వహణకు ఈ భవన నిర్మాణాలు చేపట్టారు. సంఘాల సభ్యులు తమ ఇళ్ల వద్ద సమావేశాలు ఏర్పాటు చేసుకోవడంతో ఒక్కోసారి ఇబ్బందులు తలెత్తుతున్నాయి. వీటి నిర్మాణంతో సమస్యలు తీరతాయని సభ్యులంతా ఆశగా ఎదురు చూశారు. కానీ గత సర్కారు వీటి నిర్మాణంపై శ్రద్ధ చూపకపోవడంతో స్వయం సహాయక సంఘాల సభ్యులు నిరాశ చెందారు. ప్రస్తుతం ఎన్డీయే ప్రభుత్వం అధికారంలోకి రావడంతో ఆయా భవనాల నిర్మాణాలు పట్టాలెక్కుతాయని ఆశిస్తున్నారు.

ఉన్నతాధికారుల దృష్టికి..

2019కు ముందు ధాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారా డ్వాక్రా సంఘాలకు రావాల్సిన సేవా రుసుములతో గ్రామ సమాఖ్య భవనాల నిర్మాణాలు ప్రారంభించారు. వైకాపా ప్రభుత్వం వీటి నిర్మాణానికి అయిదేళ్లలో ఎలాంటి నిధులు కేటాయించలేదు. ఈ సమస్యను ప్రస్తుత ప్రభుత్వం, ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్తాం. **- వేణుగోపాల్, డీఆర్‌డీఏ పీడీ**

ప్రమాదమని తెలిసినా నిర్లక్ష్యం..

వీరవాసరం, న్యూస్‌టుడే: జాతీయ రహదారి వెంబడి శృంగవృక్షంలో ఉన్న రైల్వే గేటు మరమ్మతులను ఈ నెల 3న ప్రారంభించారు. ఈ నెల 7వ తేదీ వరకు పనులు జరుగుతాయని రైల్వే శాఖ అధికారులు వెల్లడించారు. ఈ అవాంతరాన్ని వాహన చోదకులు గుర్తించి ప్రత్యామ్నాయ మార్గాల ద్వారా ప్రయాణించాలని సూచించారు. రైల్వే గేటు దాటి వెళ్లేందుకు యమునేపల్లి, మత్స్యపురి, పెర్కిపాలెం గ్రామాల మీదుగా ప్రత్యామ్నాయ మార్గాలున్నాయి. కానీ కొందరు వాహన చోదకులు మాత్రం గేటుకు కూతవేటు దూరంలో శృంగవృక్షం - నందమూరుగరువు గ్రామాల మధ్య రైలు పట్టాలపై నుంచి ఇలా ప్రమాదకరంగా ద్విచక్ర వాహనాలతో వస్తున్నారు. ప్రమాదమని తెలిసినా నిర్లక్ష్యంగా వ్యవహరించడాన్ని పలువురు తప్పుబడుతున్నారు.



రైలు పట్టాలపై నుంచి ద్విచక్ర వాహనాలతో వస్తున్న చోదకులు

వరద బాధితులకు చేయూత



ఎమ్మెల్యేకు విరాళం అందజేస్తున్న వెంకటేశ్వరరాజు

భీమవరం పట్టణం, న్యూస్‌టుడే: విజయవాడలో వరద బాధితుల సహాయార్థం భీమవరానికి చెందిన పెన్మెత్స వెంకటేశ్వరరాజు (పీవీ ఎంటర్‌ప్రైజెస్) రూ. లక్ష విరాళాన్ని ఎమ్మెల్యే రామాంజనేయులుకు శుక్రవారం అందజేశారు. పొత్తూరి బాపిరాజు, బండి రమేష్‌కుమార్ పాల్గొన్నారు.

ఉపాధ్యాయులకు సర్వోదయ పురస్కారాలు

భీమవరం సాంస్కృతికం, న్యూస్‌టుడే: అంతర్జాతీయ ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకొని నలుగురు విశ్రాంత ఉపాధ్యాయులకు శనివారం సర్వోదయ పురస్కారాలు ప్రదానం చేయనున్నట్లు జిల్లా సర్వోదయ మండలి కార్యదర్శి ఇందుకూరి ప్రసాదరాజు శుక్రవారం తెలిపారు. 5న ఉదయం 11 గంటలకు శ్రీరామపురం కూడలి సమీపాన గాంధీ కస్తూరిబా భవనంలో ఈ కార్యక్రమం జరుగుతుందన్నారు.

మిత్రుడి కుమార్తె వివాహానికి చేయూత

మహదేవపట్నం (ఉండి), న్యూస్‌టుడే: కష్ట సుఖాల్లో పాలు పంచుకునేవారే నిజమైన స్నేహితులంటారు. ఈ సత్యాన్ని మరోసారి నిరూపించారు ఎన్నార్పీఅగ్రహారం ఉన్నత పాఠశాల 1990-91 బ్యాచ్ పదో తరగతి పూర్వ విద్యార్థులు. తమ చిన్ననాటి మిత్రుడు కుమార్తె వివాహానికి ఆర్థికంగా ఇబ్బంది పడుతున్నారనే విషయం తెలుసుకొని అందుబాటులో ఉన్న పూర్వ విద్యార్థులంతా ముందుకొచ్చారు. అదే బ్యాచ్‌లో చదువుకున్న జనసేన నియోజకవర్గ ఇన్‌ఛార్జి జుత్తిగ నాగరాజు, శనివారపు శ్రీనివాస్, గెద్దా రవికుమార్, పరిమి కాశీ విశ్వనాథం, దుర్గారావు తదితరులంతా కలిసి రూ.1.08 లక్షలు సమకూర్చారు. ఈ మొత్తాన్ని తమ మిత్రుడికి శుక్రవారం అందజేసినట్లు నాగరాజు తెలిపారు.

ఆటల్లో అదరగొట్టి

ఆట్యా- పాట్యాలో ప్రతిభ



పట్టుబట్టి..

భీమవరం పట్టణం, న్యూస్‌టుడే: భీమవరం పరిసర ప్రాంతాలకు చెందిన విద్యార్థులు పాఠశాల స్థాయి నుంచి పట్టుదలతో సాధన చేస్తూ ఆటల్లో ప్రతిభ చాటుతున్నారు. వీరి తల్లిదండ్రులు రోజువారీ పనులు, చిన్న ఉద్యోగాలు చేసుకుంటూ వీరిని చదివిస్తున్నారు. చదువుతో పాటు ఆట్యా- పాట్యా, మల్లఖంబ్ క్రీడల్లో రాణిస్తున్న ఈ విద్యార్థులు ఇటీవల భీమవరంలో జరిగి పోటీల్లో పాల్గొని ప్రతిభ చూపారు.

జాతీయ జట్టులో స్థానం కోసం..



గతేడాది తునిలో జరిగిన సబ్‌జూనియర్ రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొన్నా. జాతీయ జట్టులో స్థానం పొందడమే నా లక్ష్యం. ఇప్పటి వరకు పలు ప్రాంతాల్లో జిల్లా స్థాయి పోటీల్లో పాల్గొన్నా. శిక్షకుడు జీపీసీ శేఖర్‌రాజు సూచనలు పాటిస్తా. చదువుతోపాటు ఎంపిక చేసుకున్న ఆటలో రాణించి ప్రభుత్వ కొలువు సాధిస్తా. **- డి.మోహన్‌కుమార్**

రెండు అంశాల్లో..



ఆట్యా- పాట్యా, మల్లఖంబ్ పోటీల్లో రాణిస్తున్నా. గుంటూరులో గతేడాది జరిగిన సబ్ జూనియర్స్ పోటీలో రెండోస్థానంలో నిలిచా. నెల్లూరులో సీనియర్స్ విభాగంలో ప్రథమస్థానం సాధించా. మల్లఖంబ్‌లో స్కూల్‌గేమ్స్, మధ్యప్రదేశ్, తమిళనాడులలో జరిగిన ఖేలో ఇండియా పోటీల్లో పాల్గొన్నా. ఆట్యా- పాట్యా జాతీయ జట్టుకు ఎంపిక కావాలనే లక్ష్యంతో కృషి చేస్తున్నా. **- డి.ప్రసాద్**

తల్లిదండ్రుల ప్రోత్సాహం



తునిలో గతేడాది జరిగిన సబ్‌జూనియర్ రాష్ట్రస్థాయి ఆట్యా- పాట్యా పోటీల్లో పాల్గొని రాణించా. కర్నూలులో జరిగిన రాష్ట్రస్థాయి పోటీల్లో మా బృందం తృతీయ స్థానంలో నిలిచాం. ఇప్పుడు మళ్లీ రాష్ట్రస్థాయి జట్టులో స్థానం దక్కింది. తల్లిదండ్రులు కష్టపడి చదివిస్తున్నారు. విద్యతో పాటు క్రీడల్లో రాణించి వారి కలలను నిజం చేస్తా. **- జి.యశ్వంత్‌రమణ**

క్రీడలపై మక్కువతో..



చిన్ననాటి నుంచి క్రీడలంటే ఎంతో ఇష్టం. నా స్నేహితులతో సరదాగా ఆట్యా-పాట్యా ఆడుతుండే వాడిని. నా ఆటను చూసిన శిక్షకుడు రామభద్రిరాజు ప్రోత్సహించారు. గతేడాది జిల్లాస్థాయి పోటీల్లో పాల్గొన్నా. రాష్ట్ర జట్టులో కూడా స్థానం దక్కించుకున్నా. ఇప్పుడు మరింత పట్టుదలతో ఆడి ప్రథమస్థానంలో నిలవాలనుకుంటున్నా. **- డి.లోకేశ్**

ఆధునిక సాంకేతికతపై పట్టు అవసరం

తాడేపల్లిగూడెం అర్బన్, న్యూస్‌టుడే: విద్యార్థులు ఆధునిక సాంకేతికతపై పట్టు సాధించాలని తిరుపతి ఐఐటీ డీన్ అకడమిక్ అఫైర్స్ డాక్టర్ రామకృష్ణ పేర్కొన్నారు. స్థానిక ఏపీ నిట్‌లోని రవీంద్ర భారతి ఆడిటోరియంలో డీప్ లెర్నింగ్ అండ్ కంప్యూటర్ విజన్ అంశంపై అవగాహన కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువతరం నైపుణ్యాలను మెరుగుపరుచుకోవాలని సూచించారు. లక్ష్య సాధనకు నిరంతరం శ్రమించాలన్నారు. అనంతరం నిట్ ఆచార్యులు రామకృష్ణను ఘనంగా సత్కరించారు. విద్యార్థులు పాల్గొన్నారు.

'పవన్ వ్యాఖ్యలు సరికాదు'

భీమవరం వన్‌టౌన్, న్యూస్‌టుడే: ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ మతాల ప్రస్తావనతో వ్యాఖ్యలు చేయడం సరికాదని కులవివక్ష వ్యతిరేక పోరాట సంఘం (కేవీపీఎస్) జిల్లా కమిటీ విమర్శించింది. ఈ మేరకు ఆ సంఘం జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు బత్తుల విజయ్‌కుమార్, కె.క్రాంతిబాబు శుక్రవారం ఒక ప్రకటన విడుదల చేశారు.

ఔనా.. సీసీ రహదారేనా!



వీరవాసరం, న్యూస్‌టుడే: ఇది మట్టి బాట అనుకుంటే పొరబడినట్లే. వీరవాసరంలో ఎల్లమ్మ చెరువు వెళ్లే దారిలో దశాబ్దం క్రితం నిర్మించిన సీసీ రహదారి ఇది. దీనికి ఒక వైపున స్థానికులు చెత్త వేస్తుండటం, మరో వైపు కాలువ పూడిపోవడంతో రహదారిపై మురుగు నిలిచి ఇలా తయారైంది. ఈ మార్గం మీదుగా రాకపోకలు సాగించే సమయంలో ముక్కు మూసుకోవాల్సి వస్తోందని స్థానికులు వాపోతున్నారు. ఈ సమస్యపై ఇన్‌ఛార్జి పంచాయతీ కార్యదర్శి పి.విజయసారథి స్పందిస్తూ ఆ ప్రాంతంలో చెత్తకుప్పలు తొలగించేలా చర్యలు తీసుకుంటానన్నారు.

మూడు వారాల ముచ్చట



వీరవాసరం, న్యూస్‌టుడే: సెప్టెంబరులో కురిసిన భారీ వర్షాలకు 165 నంబరు జాతీయ రహదారి భీమవరం నుంచి పాలకొల్లు వరకు పలు చోట్ల తీవ్రంగా దెబ్బతింది. దీంతో జాతీయ రహదారుల శాఖ అధికారులు మూడు వారాల క్రితం పలు ప్రాంతాల్లో మరమ్మతులు చేయించారు. తరువాత వచ్చిన చెదురుమదురు వర్షాలకు రహదారి పలు చోట్ల మళ్లీ పగుళ్లు తీసింది. మరమ్మతులు చేసి మూడు వారాలకే ఇలా రాళ్లు తేలి, బీటలు తీయడంతో నాణ్యతపై ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. దీనిపై ఆ శాఖ అధికారి శ్రీనివాసరావు స్పందిస్తూ పరిశీలించి చర్యలు తీసకుంటామన్నారు.

పాఠశాలకు కొత్త రూపు!

దాతల చొరవతో వసతుల కల్పన

ఉండి, న్యూస్‌టుడే: ఉండిలో 106 ఏళ్ల చరిత్ర ఉన్న ఉన్నత పాఠశాల భవనం దాతల చేయూతతో కొత్త రూపు సంతరించుకొంది. ఈ ప్రాంతాన్ని రెండు నెలల కిందట పరిశీలించిన ఎమ్మెల్యే రఘురామకృష్ణరాజు ఇచ్చిన స్ఫూర్తితో వసతుల కల్పనకు పలువురు దాతలు ముందుకు వచ్చారు. ఎమ్మెల్యే తన మిత్రుల సహకారంతో పాత భవనం ఆధునికీకరణ పనులు చేపట్టి తుది దశకు చేర్చారు. అన్ని తరగతి గదుల్లో పంకాలు, విద్యుదీకరణతో పాటు బల్లలు, కుర్చీలు తదితర సామగ్రి సమకూర్చారు. భోజన శాలకు అవసరమైన బల్లలు రప్పించారు. మంచినీరు, మరుగుదొడ్ల సదుపాయం కల్పించారు. ఈ ప్రాంగణంలో రెండుచోట్ల సీసీ రహదారులు ఏర్పాటుచేస్తున్నారు. పూర్వ విద్యార్థులు, దాతలు వేర్వేరు వసతులు కల్పిస్తున్నారు.

క్రీడా సాధనకు అనువుగా.. ఈ పాఠశాల ప్రాంగణం 10 ఎకరాల విస్తీర్ణం ఉంది. దీనిలో అత్యధిక భాగం పల్లపు ప్రాంతం. వర్షం కురిస్తే మురుగు నిలిచిపోతోంది. ఈ సమస్య పరిష్కారానికి పక్కనే ఉన్న మురుగుకాలువలో పూడికతీత పనులు చేయించారు. ప్రవేశద్వారం నుంచి సగానికి పైగా పల్లపు ప్రాంతాన్ని మట్టితో మెరక చేసి పైన ఎర్రకంకర పరుస్తున్నారు. గదులకు మధ్య ఉన్న స్థలాన్ని వాలీబాల్, షటిల్ కోర్టులను అభివృద్ధి చేయడంతో పాటు విద్యార్థుల అసెంబ్లీ నిర్వహణకు అనువుగా తీర్చిదిద్దారు. ముందు భాగంలో క్రికెట్ కోర్టు, రన్నింగ్ ట్రాక్ పనులు జరుగుతున్నాయి. ప్రాంగణం చుట్టూ మొక్కలు నాటే పనులు చేపట్టారు. ఇక్కడ రూ.60 లక్షల వ్యయంతో వివిధ అభివృద్ధి పనులు చేయిస్తున్నట్లు ఇటీవల ఉండిలో పర్యటించిన కలెక్టర్ నాగరాణికి ఎమ్మెల్యే రఘురామకృష్ణరాజు వివరించారు.



ఆధునికీకరించిన పాత భవనం

సుజలం.. సుదూరం!

పంట కాలువల్లోకే మురుగు గొట్టాలు



భీమవరం మండలంలో పలు గ్రామాల తాగు, సాగునీటి అవసరాలు తీర్చే కొమరాడ పంట కాలువ ఇది. భీమవరం పట్టణ పరిధిలో కొన్ని ప్రాంతాల్లో నివాసాల నుంచి మురుగు గొట్టాలను నేరుగా దీనిలోకి ఏర్పాటు చేయడంతో జలాలు కలుషితమవుతున్నాయి. ఈ అంశంపై గతంలో రాయలం గ్రామస్థులు పెద్ద ఎత్తున ఉద్యమించడంతో అధికారులు స్పందించి వందల సంఖ్యలో మురుగు పైపులను తొలగించారు. ఇప్పటికీ కొన్ని ప్రాంతాల్లో మురుగు గొట్టాలు ఉన్నాయి.

భీమవరం అర్బన్, న్యూస్‌టుడే: అధికారుల అలసత్వంతో వేల మందికి తాగునీటిని అందించే చెరువులను ఈ కాలువ నీటితోనే నింపుతున్నారు.



భీమవరంలో తెదేపా జిల్లా కార్యాలయం సమీపాన ఉన్న ఒక బహుళ అంతస్తుల భవనం నుంచి అనాకోడేరు పంట కాలువలోకి ఇలా మురుగు చేరుతోంది. అయిదు గ్రామాల్లో వేలాది మంది తాగునీ

అందించే పంట కాలువలు కాలుష్య కాసారాలుగా మారిపోతున్నాయి. భీమవరం పట్టణం మీదుగా మండలంలో పలు గ్రామాలకు కొమరాడ, అనాకోడేరు తదితర పంట కాలువలు ప్రవహిస్తున్నాయి. కొన్ని ప్రాంతాల్లో నివాసాలకు చెందిన మురుగు గొట్టాలను నేరుగా ఈ కాలువలకు అనుసంధానం చేశారు. మురుగు, ఇతర వ్యర్థాలు కలిసిన జలాలనే గ్రామాల్లో తాగునీటి చెరువులకు మళ్లిస్తున్నారు. దీంతో కుళాయిల ద్వారా వచ్చే నీరు రంగుమారి దుర్వాసన వస్తున్నట్లు పలు గ్రామాల ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అనాకోడేరు కాలువలో పూడికతీత పనులు త్వరలో ప్రారంభిస్తామని.. ఆ సమయంలోనే మురుగు గొట్టాలను తొలగిస్తామని జలవనరుల శాఖ ఏఈ ప్రసాదరాజు చెప్పారు. కొమరాడ పంట కాలువను పరిశీలించి తగు చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు.

అంకితభావంతో గుర్తింపు

గణపవరం, న్యూస్‌టుడే: ఉద్యోగులు వృత్తి పట్ల అంకితభావంతో వ్యవహరిస్తే మంచి గుర్తింపు వస్తుందని ఎంపీడీవో సూర్యనారాయణ అన్నారు. గణపవరం ఎంపీడీవోగా పని చేస్తున్న ఆయన అంబేడ్కర్ కోనసీమ జిల్లాకు బదిలీ అయ్యారు. కొయ్యలగూడెం ఎంపీడీవోగా విధులు నిర్వర్తిస్తున్న శ్రీలక్ష్మి ఇక్కడికొచ్చారు. మండల పరిషత్తు సమావేశ మందిరంలో శుక్రవారం ఎంపీడీవోలకు వీడ్కోలు, స్వాగత కార్యక్రమాలు నిర్వహించారు.

18న ఇఫ్టూ రాష్ట్ర సదస్సు

ఏలూరు గ్రామీణ, న్యూస్‌టుడే: విజయవాడలో ఈ నెల 18న నిర్వహించే ఇఫ్టూ రాష్ట్ర సదస్సును విజయవంతం చేయాలని ఆ సంఘ నాయకులు కోరారు. వ్యవసాయ మార్కెట్ యార్డు హమాలీ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో... ఆ సంఘం ముద్రించిన కరపత్రాలను శుక్రవారం ఆవిష్కరించారు.

కుమార్తె సహా వివాహిత అదృశ్యం

ఉండి, న్యూస్‌టుడే: ఏడేళ్ల కుమార్తెతో సహా వివాహిత అదృశ్యమైన ఘటనపై శుక్రవారం కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు. వారి కథనం ప్రకారం.. ఉండికి చెందిన వివాహిత, ఇద్దరు పిల్లలతో కలిసి పుట్టింటి వద్ద ఉంటున్నారు. భర్త నిత్యం మద్యం తాగి వచ్చి ఆమెను వేధించేవాడని చెబుతున్నారు. బుధవారం రాత్రి కూడా అతడు తాగి వచ్చి భార్యను కొట్టాడని ఆరోపణ. ఈ నేపథ్యంలో గురువారం ఉదయం ఆమె ఇంట్లో ఎవరికీ చెప్పకుండా ఏడేళ్ల కుమార్తెను వెంట బెట్టుకొని బయటకు వెళ్లారు. వారు ఎంతకీ తిరిగిరాకపోవడంతో బాధితురాలి తల్లి పోలీసులకు ఫిర్యాదు చేశారు.

సర్పంచికి తీవ్ర గాయాలు

ఆకివీడు, న్యూస్‌టుడే: ఆకివీడు మండలం రాజులపేట సర్పంచి నల్లపరాజు వెంకటరామరాజు శుక్రవారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడ్డారు. ఆయన ద్విచక్ర వాహనంపై స్వగ్రామం నుంచి ఆకివీడు వెళ్తుండగా సిద్ధాపురం దాటిన తరువాత ఎదురుగా వచ్చిన మరో ద్విచక్రవాహనం ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన ఆయనను భీమవరంలో ఆసుపత్రికి తరలించారు.

మద్యం తాగిన చోదకుడికి జరిమానా

భీమవరం పట్టణం, న్యూస్‌టుడే: మద్యం తాగి వాహనం నడుపుతూ పోలీసులకు పట్టుబడిన పట్టణ వాసి పి. శ్రీనుకు రూ. 10 వేల జరిమానా విధిస్తూ భీమవరం స్పెషల్ జ్యుడీషియల్ సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ తీర్పు చెప్పారని సీఐ జి. కాళీచరణ్ శుక్రవారం తెలిపారు. రెండో పట్టణ పోలీస్‌స్టేషన్ పరిధి చినఅమిరంలో ఈ నెల 2న తనిఖీలు నిర్వహించగా శ్రీను పట్టుబడినట్లు చెప్పారు. వివిధ ప్రాంతాల్లో బహిరంగంగా మద్యం తాగుతున్న ముగ్గురికి రూ. వెయ్యి చొప్పున జరిమానా విధించారన్నారు.

ఆక్రమణల తొలగింపు



ఉండి చిన్నవంతెన కూడలిలో దుకాణాలు తొలగించిన ప్రాంతం

ఉండి, న్యూస్‌టుడే: ఉండి, ఎన్నార్పీఅగ్రహారం గ్రామాల్లో జాతీయ రహదారి అంచుల వెంబడి ఆక్రమణల తొలగింపు ప్రక్రియ దాదాపు పూర్తి కావొచ్చింది. ఉండి ప్రధాన పంట కాలువ అంచుల్లో ప్రధాన వంతెన కూడలి నుంచి పెదపుల్లేరు రైల్వే గేటు వరకు ఉన్న తాత్కాలిక దుకాణాల్లో వ్యర్థాలను నేరుగా కాలువలో వేస్తుండటంతో జలాలు కలుషితమవుతున్నట్లు ఫిర్యాదులు వెల్లువెత్తాయి. ఈ దశలో ఎమ్మెల్యే రఘురామకృష్ణరాజు స్పందించి ఆక్రమణలు తొలగించాలని గ్రామ పంచాయతీ అధికారులను ఆదేశించారు. పంచాయతీ కార్యదర్శి కేశిరెడ్డి గోపాలకృష్ణ ఆధ్వర్యంలో సిబ్బంది పొక్లెయిన్లతో ఆక్రమణలు తొలగించారు. ఇదే దశలో పంట కాలువలో పూడికతీత పనులు చేపట్టారు. చినవంతెన కూడలి నుంచి గోరింతోట చర్చి వరకు ఈ పనులు జరిగాయి. బొండాడ మేజర్ డ్రెయిన్ వెంబడి వాండ్రం రహదారి నుంచి అగ్రహారం మలుపు వరకు అగ్రహారం కార్యదర్శి జేవీటీ నాయుడు ఆధ్వర్యంలో ఆక్రమణలు తొలగించారు.

గోకులం ఎంపిక.. సిఫార్సులకే పెద్దపీట

అధికారులపై మండిపడుతున్న ప్రజాప్రతినిధులు

పాలకోడేరు, న్యూస్‌టుడే: పశు సంపద వృద్ధితో పాటు పాల ఉత్పత్తిని పెంచే లక్ష్యంతో ప్రభుత్వం రాయితీతో నిర్మిస్తున్న గోకులం షెడ్ల లబ్ధిదారుల ఎంపికపై పాలకోడేరు మండలంలో పలు విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఇటీవల జరిగిన మండల సర్వసభ్య సమావేశంలో పలువురు సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు సైతం ఎంపిక తీరుపై అధికారులను సైతం నిలదీయడం ప్రస్తుతం చర్చనీయాంశంగా మారింది. గ్రామాల్లో లబ్ధిదారుల ఎంపిక స్థానిక ప్రజాప్రతినిధులకు తెలియకుండానే పలువురు నాయకుల సిఫార్సుల మేరకు జరిగిందని, ఫలితంగా అర్హులను విస్మరించి అనర్హులను ఎంపిక చేశారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి.



మండల సమావేశంలో అధికారిని ప్రశ్నిస్తున్న సభ్యుడు

44 షెడ్లు కేటాయింపు

గోకులం షెడ్ల ఎంపికకు సంబంధించి పశు సంవర్ధకశాఖ, ఎన్ఆర్ఈజీఎస్ ఆధ్వర్యంలో లబ్ధిదారుల ఎంపిక చేయాలి. వీటిపై గ్రామాల్లో పెద్దగా ప్రచారం కల్పించకపోవడంతో గుట్టుచప్పుడు కాకుండా ఎంపిక జరిగిందనేది పలువురు ప్రజాప్రతినిధుల వాదన. మండలానికి 44 షెడ్లు కేటాయించగా ఇప్పటి వరకు సుమారు 80 మంది పాడి రైతులు దరఖాస్తు చేసుకున్నారు. నేటికి దరఖాస్తులు వస్తూనే ఉన్నాయి. వీరిలో స్థానిక నాయకుల సిఫార్సుల మేరకు 46 మందిని ఎంపిక చేశారు.

పంచాయతీ తీర్మానంతోనే..

దరఖాస్తులను క్షేత్ర స్థాయిలో పరిశీలించిన అనంతరం స్థానిక పంచాయతీ తీర్మానం మేరకే లబ్ధిదారుల ఎంపిక జరిగిందని మండల పశు వైద్యాధికారిణి టి. హేమ, ఎన్ఆర్ఈజీఎస్ సాంకేతిక సహాయకుడు జయబాబు తెలిపారు. ఎంపికైన జాబితాలో అనర్హులు ఉంటే తొలగిస్తామని అన్నారు.

అనర్హుల పేర్లు...

- కుముదవల్లి నుంచి మూడు పేర్లు రాగా, వీరికి పశువులు లేవని తేలడంతో తాత్కాలికంగా పక్కన పెట్టారు.
- గొరగనమూడిలో రహదారుల పక్కన ప్రభుత్వ స్థలాలను సొంతవిగా చూపి పలువురు దరఖాస్తు చేశారు.
- మోగల్లులో ఆదాయపు పన్ను చెల్లిస్తున్న వ్యక్తి దరఖాస్తు చేసినట్లు తెలుస్తోంది.
- ఎంపిక చేసిన లబ్ధిదారుల్లో పలువురికి పశువులు లేవని సమాచారం.

భీమవరం సినిమాలు

భీమవరం సాంస్కృతికం, న్యూస్‌టుడే

శ్రీపద్మాలయ స్క్రీన్ 1	దేవర
శ్రీపద్మాలయ స్క్రీన్ 2	సత్యం సుందరం
నటరాజ్	రామ్‌నగర్ బన్నీ
కిషోర్ స్క్రీన్ 1	మత్తువదలరా 2
కిషోర్ స్క్రీన్ 2	దక్షిణ
ఏవీజీ సినిమాస్ స్క్రీన్ 1	స్వాగ్
ఏవీజీ సినిమాస్ స్క్రీన్ 2	సత్యం సుందరం
ఏవీజీ సినిమాస్ స్క్రీన్ 3	దేవర
విజయలక్ష్మి స్క్రీన్ 1	స్వాగ్
మహాలక్ష్మి స్క్రీన్ 2	కాళి

నరసాపురం

● నరసాపురం ● పాలకొల్లు ● ఆచంట

తాగునీటి వనరుల కాలుష్యాన్ని అరికట్టాలని వినతి


ఆర్డీవో రాజుకు వినతిపత్రం, పుష్పగుచ్ఛం అందజేస్తున్న రంగారావు

నరసాపురం, న్యూస్‌టుడే: నియోజకవర్గంలోని తాగునీటి వనరులు కలుషితమవుతున్నాయని వాటిని అరికట్టేందుకు చర్యలు తీసుకోవాలని వైఎస్‌పాలెం మాజీ సర్పంచి కూనపరెడ్డి వీవీవీ సత్యనారాయణ ఆర్డీవో దాసి రాజుకు శుక్రవారం వినతి పత్రం అందించారు. నరసాపురం పురపాలక సంఘంలోని మురుగు నీరు సాగు నీటి కాలువల్లోకి వదులుతున్నారని, దాన్ని నివారించాలని, మురుగు కాలువల ప్రక్షాళన చేయించాలని ఆ వినతి పత్రంలో కోరారు.

మార్చి ఆఖరుకు ఇళ్ల నిర్మాణం పూర్తిపై అవగాహన

నరసాపురం గ్రామీణ, న్యూస్‌టుడే: గతంలో ఇళ్లు మంజూరైన లబ్ధిదారులు 100 రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా వచ్చే ఏడాది మార్చి చివరి నాటికి ఇళ్లు పూర్తి చేసుకునే విధంగా క్షేత్ర స్థాయిలో మరింతగా అవగాహన కలిగించాలని గృహ నిర్మాణ సంస్థ ఇన్‌ఛార్జి ఈఈ పి.వెంకటేశ్వరరావు అన్నారు. మండల పరిషత్ కార్యాలయంలో శుక్రవారం గ్రామ సచివాలయ ఇంజినీరింగ్ సహాయకులకు నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. క్షేత్ర స్థాయిలో లబ్ధిదారుల ఇళ్లను పరిశీలించి వివిధ దశల్లో ఉన్న నిర్మాణాలను త్వరగా పూర్తి చేసుకునే విధంగా అవగాహన కల్పించాలన్నారు. 2014-19 మధ్యలో నిర్మించిన ఎన్టీఆర్ గృహ పథకం కింద మంజూరైన ఇళ్లను పరిశీలించి వాటి దశలను క్షేత్ర స్థాయిలో పరిశీలిస్తున్న వర్కు ఇన్‌స్పెక్టర్లు వీటి నమోదు ప్రక్రియను మరింతగా వేగవంతం చేయాలన్నారు. అసంపూర్తి ఇళ్లను లబ్ధిదారులు పూర్తి చేసుకునేందుకు డ్వాక్రా స్వయం సహాయక సంఘాల ద్వారా రుణాలను తీసుకునేందుకు ఉన్న సదుపాయాన్ని లబ్ధిదారులకు అవగాహన కల్పించాలన్నారు. సమావేశంలో ఏఈఈ రవీంద్ర పాల్గొన్నారు.

సచివాలయ కార్యాలయం మార్పు

మొగల్తూరు, న్యూస్‌టుడే: మొగల్తూరు నం.4 సచివాలయ కార్యాలయాన్ని భవానీ కాలనీలో ఉన్న సొంత భవనంలోకి శుక్రవారం తరలించారు. ఇప్పటివరకూ సహకార సంఘ భవనంలో నిర్వహించేవారు. ప్రజలు గమనించాలని కార్యదర్శి అడ్డాల శ్రీనివాస్ కోరారు.

పంకాలు తిరగవు.. దీపాలు వెలగవు!

గ్రామాల్లో లోవోల్టేజీ సమస్య

మార్టేరు, పెనుగొండ గ్రామీణ, పోడూరు, పెనుగొండ, న్యూస్‌టుడే

కరెంటు బిల్లులను ముక్కు పిండి వసూలు చేసే యంత్రాంగం వినియోగదారులకు నాణ్యమైన సరఫరా అందించడంలో ఘోరంగా వైఫల్యం చెందుతోంది. అవసరాలకు అనుగుణంగా పరివర్తకాలు, విద్యుత్తు ఉప కేంద్రాల ఏర్పాటులో నిర్లక్ష్యం వహిస్తోంది. ఫలితంగా గ్రామాల్లో లోవోల్టేజీ సమస్య తీవ్రంగా మారుతోంది. వేసవిలోనే కాదు సాధారణ రోజుల్లోనూ ఈ పరిస్థితి ఉండటం సమస్య తీవ్రతకు అద్దం పడుతోంది. పెనుగొండ విద్యుత్తు సబ్‌డివిజన్ పరిధిలో ఈ సమస్య మరీ ఎక్కువగా ఉంది. పెనుగొండ, పెనుమంట్ర సబ్ ఇంజినీర్లే ఇన్‌ఛార్జి ఏఈలుగా వ్యవహరిస్తుండగా, 23 మంది క్షేత్ర స్థాయి సిబ్బంది పోస్టులు ఖాళీగా ఉన్నాయి. మార్టేరు ఉప కేంద్రంలోని పవర్ టెక్నాలజీ రీసెర్చ్(పీటీఆర్) పాడై నెల రోజులు పైగా కావస్తున్నా ఇప్పటికీ సరిదిద్దలేదు.

రోడ్డెక్కినా సమస్య యథాతథమే


దొంగరావిపాలెంలో ఆందోళన చేస్తున్న ప్రజలు (పాత చిత్రం)

దొంగరావిపాలెం ప్రాంతం వాసులు కొద్దిరోజులు క్రితం లోవోల్టేజీ సమస్యపై ఆందోళన చేశారు. అప్పట్లో పరివర్తకం ఏర్పాటు చేసి మమ అనిపించారు. కానీ పూర్తి స్థాయిలో సమస్య తీరలేదని వారు వాపోతున్నారు. రామన్నపాలెంలో విద్యుత్తు తీగలు అల్పంగా మారాయి. పెనుమంట్ర మండలం మార్టేరు, పొలమూరు, మాముడూరు, నత్తారామేశ్వరం, పోడూరు మండలం తూర్పుపాలెంలో గ్రామాల్లో తరచూ విద్యుత్తు సమస్యలు ఉత్పన్నమవుతున్నాయి. సాయంత్రం 6 దాటితే విద్యుద్దీపాలు కిరోసిన్ బుడ్డీలను గుర్తుకు తెస్తున్నాయి. పంకాలైతే తిరగలేమని మొరాయిస్తున్నాయి. కొన్ని సందర్భాల్లో హైవోల్టేజీ రావడంతో విద్యుత్తు ఉపకరణాల కాలిపోయి వినియోగదారులకు వేలాది రూపాయలు నష్టం వాటిల్లుతోంది.


పెనుగొండ ఉపకేంద్రంలో పరివర్తకం

డివిజన్- పెనుగొండ (పెనుగొండ, పెనుమంట్ర మండలాలు)	ఉపకేంద్రాల సంఖ్య- 5	11కేవీ లైన్లు 20	త్రీఫేజ్ పరివర్తకాలు 962	సింగిల్ ఫేజ్ పరివర్తకాలు 493

ఆ మధ్యలో చెడితే ఇక అంతే...!

మార్టేరు, ఆలమూరు, పెనుమంట్ర విద్యుత్తు ఉప కేంద్రాలకు పెనుగొండ నుంచి 33కేవీ లైను ద్వారా సరఫరా వస్తోంది. పెనుగొండ-మార్టేరు మధ్య ఈ పాత లైనులో ఏదైనా సమస్య ఏర్పడితే మూడు ఉప కేంద్రాల పరిధిలోని గ్రామాలన్నీ అంధకారంలోకి వెళ్తున్నాయి.

సామర్థ్యం పెంచకపోతే కష్టాలే..

పెనుగొండ విద్యుత్తు ఉప కేంద్రం పరిధిలో ప్రస్తుతం 5 ఎంవీఏ (మెగావోల్ట్ ఏంపియర్)పవర్ పరివర్తకం ఉంది. గతం నుంచి దీనిని 8 ఎంవీఏకి పెంచాలని కోరుతున్నా ఆ దిశగా జిల్లా యంత్రాంగం స్పందించడం లేదు. దీంతో సాధారణ రోజుల్లో సైతం విద్యుత్తు సమస్య ఉత్పన్నమవుతోంది.

ఉన్నతాధికారులకు నివేదిస్తాం

ఇప్పటికే కొన్ని గ్రామాల్లో లోవోల్టేజీ సమస్యను గుర్తించి అక్కడ పరివర్తకాలు ఏర్పాటుకు చర్యలు తీసుకున్నాం. మిగిలిన చోట్ల సైతం పరిశీలన చేసి ఉన్నతాధికారులకు నివేదిస్తాం. స్థానికంగా తలెత్తే సమస్యల పరిష్కారానికి ఎప్పటికప్పుడు చర్యలు తీసుకుంటున్నాం.

- కె.రాంబాబు, ఉప కార్యనిర్వాహణాధికారి, సబ్ డివిజన్, పెనుగొండ

గ్రామాభివృద్ధికి కృషి చేయడం అభినందనీయం


అచ్యుత రామకృష్ణను సత్కరిస్తున్న సచివాలయ పంచాయతీ సిబ్బంది, నాయకులు

పెనుగొండ, న్యూస్‌టుడే: గ్రామాభివృద్ధికి పంచాయతీ కార్యదర్శి అచ్యుత రామకృష్ణ అంకిత భావంతో కృషి చేయడం అభినందనీయమని వడలి సర్పంచి కాసాని విజయలక్ష్మి తెలిపారు. శుక్రవారం స్థానిక పంచాయతీ కార్యాలయంలో తేతలి గ్రామానికి బదిలీపై వెళ్తున్న వడలి పంచాయతీ కార్యదర్శి పి.అచ్యుత రామకృష్ణను సచివాలయ, పంచాయతీ సిబ్బంది, కూటమి నాయకులు, ప్రజాప్రతినిధులు సత్కరించారు.



క్షీరా రామలింగేశ్వర స్వామి సేవలో మంత్రి నిమ్మల

పాలకొల్లు ఆధ్యాత్మికం, న్యూస్‌టుడే: పాలకొల్లు పట్టణం క్షీరా రామలింగేశ్వర స్వామిని మంత్రి నిమ్మల రామానాయుడు శుక్రవారం దర్శించుకున్నారు. అనంతరం ఆలయ మండపంలో కొలువైన గాయత్రీ మాతకు పూజలు చేశారు. ఆలయ ఈవో ముచ్చర్ల శ్రీనివాసరావు, సిబ్బంది ఆయనకు స్వాగతం పలికారు.

నేడు ఉపాధ్యాయులకు సత్కారం

పాలకొల్లు, న్యూస్‌టుడే: ధర్మారావు ఫౌండేషన్ ఆధ్వర్యంలో శనివారం సాయంత్రం గురు పూజోత్సవ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. స్థానిక బ్రాడీపేటలో జరిగే ఈ కార్యక్రమంలో జల వనరులశాఖ మంత్రి నిమ్మల రామానాయుడు ముఖ్య అతిథిగా పాల్గొని ఉపాధ్యాయులను సత్కరించనున్నారు. నియోజకవర్గ వ్యాప్తంగా వంద మందికి పైగా ఉపాధ్యాయులు దీనిలో పాల్గొంటారు.

14న మండల పరిషత్తు సమావేశం

పెనుమంట్ర, న్యూస్‌టుడే: మండల పరిషత్తు సమావేశం ఈ నెల 14న నిర్వహించనున్నట్లు కార్యాలయ పరిపాలనాధికారి శర్మ శుక్రవారం తెలిపారు. స్థానిక సమావేశ మందిరంలో జరిగే ఈ సమావేశానికి సభ్యులు, అధికారులంతా హాజరు కావాలని కోరారు.

దుర్గామాతా.. రక్షమాం


ఎల్‌బీచర్ల: పూజలు అందుకున్న గంగానమ్మ


పెనుగొండ: రాజరాజేశ్వరి దేవి అలంకరణలో వాసవీ కన్యకాపరమేశ్వరి


సిద్ధాంతం బస్టాండ్ సెంటర్‌లో పూజలు చేస్తున్న మహిళలు


పాలకొల్లు: వాసవీ కల్యాణ మండపంలో ధనలక్ష్మిగా..


పెదమల్లం మాచేనమ్మ

నరసాపురం, మొగల్తూరు, న్యూస్‌టుడే: నరసాపురం పట్టణం, మొగల్తూరు మండలంలోని గ్రామాల్లో దేవీ నవరాత్రి వేడుకలను భక్తి శ్రద్ధలతో నిర్వహిస్తున్నారు. మొగల్తూరులోని సత్రవుపాలెం, శేరేపాలెం, కొత్తపాలెం, ముత్యాలపల్లి తదితర గ్రామాల్లో, నరసాపురం పట్టణంలోని స్టీమర్ రోడ్డు, రుస్తుంబాద, తదితర ప్రాంతాల్లో దసరా మండపాల్లో ఏర్పాటు చేసిన అమ్మవారి విగ్రహాలకు ప్రత్యేక పూజలు చేశారు. స్టీమర్ రోడ్లో పండ్ల వర్తక సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న మండపాన్ని మాజీ మంత్రి కొత్తపల్లి సుబ్బారాయుడు సందర్శించి అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. ముత్యాలపల్లి బండి ముత్యాలమ్మ ఆలయ ప్రాంగణంలో చండీ హోమం నిర్వహించారు.

పెనుగొండ, న్యూస్‌టుడే: నగరేశ్వర, మహిషాసుర మర్దని, వాసవీ కన్యకా పరమేశ్వరి ఆలయంలో దేవీ శరన్నవ రాత్రి మహోత్సవాల్లో భాగంగా రెండో రోజు శుక్రవారం ఉదయం విఘ్నేశ్వర పూజ, ఏకాదశ రుద్రాభిషేకాలు, కుంకుమ పూజలు చేశారు. అనంతరం కుమారి పూజ, నీరాజన మంత్రపుష్పం, ప్రసాద వినియోగం చేశారు. రాజరాజేశ్వరి దేవి అలంకరణలో అమ్మవార్లు భక్తులకు దర్శనమిచ్చారు. ★ వాసవీ శాంతిధాంలో అమ్మవారు గాయత్రీదేవిగా భక్తులకు దర్శనమిచ్చారు.

పెనుగొండ గ్రామీణ, న్యూస్‌టుడే: దేవీ నవరాత్రులు రెండో రోజు శుక్రవారం సందర్భంగా మండలంలోని సిద్ధాంతం, ఇలపర్రు, ములపర్రు, దేవ, నడిపూడి, చినమల్లం గ్రామాల్లో అమ్మవారికి కుంకుమ పూజలు నిర్వహించారు.

పాలకొల్లు ఆధ్యాత్మికం, న్యూస్‌టుడే: పాలకొల్లు క్షీరా రామలింగేశ్వరస్వామి ఆలయంలో స్వామికి పంచామృతాలతో అభిషేకాలు చేశారు. ఆభరణాలు, రుద్రాక్షలు, పూలతో అలంకరణ చేశారు. పార్వతి అమ్మవారికి కుంకుమ పూజలు నిర్వహించారు. అమ్మవారు గాయత్రీ దేవిగా భక్తులకు దర్శనమిచ్చారు. ★ వాసవీ కల్యాణ మండపంలో అమ్మవారిని రూ.7.5లక్షల నగదుతో ధనలక్ష్మిగా అలంకరించారు.

పెనుమంట్ర, పోడూరు, ఆచంట, న్యూస్‌టుడే: దేవీ నవరాత్రి మహోత్సవాల్లో భాగంగా ఆచంటలోని ఆచంటేశ్వర స్వామి ఆలయంలో అమ్మవారు గజలక్ష్మి, పెదమల్లంలోని మాచేనమ్మ పల్లాలమ్మ అమ్మవారు గాయత్రిదేవి అలంకరణలో దర్శనమిచ్చారు. పెనుమంట్ర, నెగ్గిపూడిలో వనువులమ్మ, కనకదుర్గమ్మ అమ్మవార్ల ఆలయాల్లో మహిళలు కుంకుమ పూజలు జరిగాయి. మార్టేరు శ్రీమావుళ్లమ్మవారి ఆలయంలో కరెన్సీ నోట్లుతో ఆలయంలో అలంకరించారు. కామాక్షి దేవి అమ్మవారికి బాల త్రిపుర సుందరి అలంకరణ చేశారు. పోడూరు ముల్లేశ్వరుడు, రాజేశ్వరుడు, కేశవస్వామి దేవస్థానంలో గాయత్రీ మహిళా సంఘం ఆధ్వర్యంలో లలితా పారాయణ, ప్రత్యేక పూజలు నిర్వహించారు.

సామూహిక నివారణతో మంచి ఫలితాలు


శేషమ్మ చెరువులో రైతుకు మందు అందజేస్తున్న ఏడీఏ పార్వతి తదితరులు

ఆచంట (మార్టేరు), న్యూస్‌టుడే: వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో మండలంలో రైతులకు శుక్రవారం ఉచితంగా ఎలుకల మందు పంపిణీ చేశారు. పెనుమంచిలి, శేషమ్మ చెరువు, కోడేరు గ్రామాల్లో జరిగిన కార్యక్రమానికి పాలకొల్లు ఏడీఏ అడ్డాల పార్వతి హాజరై మాట్లాడారు. ఎలుకల నిర్మూలనకు బ్రోమోడయోలిన్ మందు ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. సామూహికంగా చేపడితే ఎలుకలు అధిక సంఖ్యలో నిర్మూలించవచ్చని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఏవో బి.నాగరాజు, ఆయా గ్రామాల ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

పెనుమంట్ర, న్యూస్‌టుడే: ఎలుక నిర్మూలనను రైతులంతా సామూహికంగా చేస్తే మంచి ఫలితం ఉంటుందని వ్యవసాయాధికారి ఎ.జ్యోషిలా అన్నారు. మండలంలోని ఆయా గ్రామాల రైతు సేవా కేంద్రాల వద్ద శుక్రవారం రైతులకు ఉచితంగా ఎలుకల మందు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎర కలిపిన మందును వెంటనే వినియోగించాలని లేనిపక్షంలో అదీ పని చేయదని సూచించారు. కొయ్యేటిపాడు, సత్యవరం గ్రామాల్లో నిర్వహించిన పొలం పిలుస్తోంది కార్యక్రమంలో రైతులకు సాగు పరమైన సూచనలు, సలహాలు అందించారు.

ఉచిత ఇసుక విధానం అమలు చేయాలి: సీపీఎం


నిరసన తెలుపుతున్న నాయకులు

పెనుగొండ గ్రామీణ, న్యూస్‌టుడే: కూటమి ప్రభుత్వం ఇచ్చి ఉచిత ఇసుక హామీని తక్షణం అమలు చేయాలని సీపీఎం జిల్లా కార్యదర్శి బి.బలరాం డిమాండ్ చేశారు. సిద్ధాంతం రావి చెట్టు సెంటర్‌లో శుక్రవారం సీపీఎం నాయకులు నిరసన తెలిపారు. ఈ సందర్భంగా బలరాం మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో అస్తవ్యస్తమైన విధానాల వల్ల భవన నిర్మాణ రంగం కుదేలయ్యిందన్నారు. లారీ, ట్రాక్టర్ల ఓనర్లు, కార్మికులు, పనులు లేక అయోమయ పరిస్థితిలో ఉన్నారన్నారు. ఇసుక అందుబాటులోకి రాక తాపీ, వడ్రంగి, ప్లంబింగ్, ఎలక్ట్రికల్, రాడ్డు బెండింగ్, వెల్డింగ్ వంటి 50 రకాల లక్షలాది మంది భవన నిర్మాణ కార్మికులు ఉపాధి లేక రోడ్డున పడ్డారని ఆవేదన వ్యక్తం చేశారు. గోదావరి నిండా ఇసుక ఉన్నా ప్రజలకు అందకపోవడం అన్యాయమన్నారు. తక్షణం ఉచిత ఇసుక విధానం అమలు చేయాలని, పెరిగిన నిత్యావసర సరకులు, కూరగాయల ధరలు తగ్గించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో కేతా గోపాలన్, చింతకాయల బాబూరావు, ప్రతాప్, పెద్దిరాజు, నాగేశ్వరరావు, వాసుదేవరావు, సత్యనారాయణ, వెంకటేశ్వరరావు, రత్నరాజు తదితరులు పాల్గొన్నారు.

చికిత్స పొందుతూ వ్యక్తి మృతి

ఆచంట(మార్టేరు), న్యూస్‌టుడే: పురుగుల మందు తాగిన వ్యక్తి చికిత్స పొందుతూ మృతి చెందిన ఘటన ఆచంటలో చోటు చేసుకుంది. పోలీసుల కథనం మేరకు బి.నాగరాజు(34) మద్యానికి బానిస కాగా కుటుంబ సభ్యులు మందలించడంతో మనస్తాపం చెంది ఈ నెల 1న కలుపు నివారణ మందు తాగాడు. దీంతో అతన్ని ఏలూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందినట్లు శుక్రవారం తమకు సమాచారం వచ్చినట్లు ఎస్సై రమణ తెలిపారు. భార్య మహేశ్వరి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు చెప్పారు.

పోలీసుల అదుపులో జూదరులు

పెనుగొండ, న్యూస్‌టుడే: వడలి పొలంలో శుక్రవారం జూదం ఆడుతున్న ముగ్గురిని అదుపులోకి తీసుకున్నామని పెనుగొండ పోలీసు స్టేషన్ రైటర్ వి.శ్రీనివాసరెడ్డి తెలిపారు. వారి వద్ద నుంచి రూ. 4,560 స్వాధీనం చేసుకున్నామన్నారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామన్నారు.

పబ్లిక్ నోటీసు

నా క్లయింట్లైన 1. బొట్టా సరస్వతి, 2. బొట్టా వెంకటేష్, 3. బొట్టా కృష్ణ కిరణ్, 4. బొట్టా కృష్ణ కిషోర్ అనువారలు అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి కోర్టు ముందు ఈ క్రింది ప్రతివాదులపై ఉమ్మడి ఆస్తులు భాగస్వామ్యం కొరకు సివిల్ దావా వేశారు.

సదరు దావాలో ప్రతివాదులైన 1. బొట్టా సత్యవతి, 2. బొట్టా రాజేష్‌కుమార్, 3. తాతపూడి లీలా వెంకట రత్నకుమారి, 4. తాతపూడి హైమావతి మరియు 5. వీరవల్లి లక్ష్మి... (5వ ప్రతివాది) నుండి పరిహారం వాటా కోసం కూడా దాఖలు చేయడమైనది. సదరు వ్యాజ్యం O.S. 166/2024 నెంబరుగా కోర్టులో నమోదైంది. శ్రీ కోర్టువారు ప్రతివాదులకు అర్జంటు సమన్లు / నోటీసులు జారీచేయగా 1 నుండి 4 ప్రతివాదులు కోర్టు నోటీసులను అందుకుని అందుపై దురాలోచనతో అమ్మకం కోసం షెడ్యూల్ ప్రోపర్టీలో ఐటమ్ 1లో టైల్డ్ ఇల్లు ఆస్తి తొలగించు ప్రయత్నం చేస్తూ నా క్లయింట్స్ యొక్క ఉమ్మడి హక్కుకు భంగం కలిగించే విధంగా నా క్లయింట్ల సమ్మతి లేకుండా నోటీసు షెడ్యూల్ ప్రోపర్టీలు అనగా ప్లెయింటు షెడ్యూల్ ప్రోపర్టీలు / ఉమ్మడి ప్రోపర్టీల విభజన దావా పెండెన్సీ సమయంలో సదరు O.S. 166/2024 లో I.A. 418/2014 పిటిషనులో దావా ఉమ్మడి ఆస్తులను అమ్మకూడదనే పిటిషను పెండింగ్‌లో ఉన్న సమయంలో పైన పేర్కొన్న ప్రతివాదులు ఉద్దేశపూర్వకంగా చట్టవిరుద్ధానికి కారణమవుతున్నారు.

చెడు ఉద్దేశ్యంతో వారు ఏదైనా చట్టవిరుద్ధమైన అమ్మకపు లావాదేవీలు చేస్తే, నా క్లయింట్ హక్కులకు విరుద్ధంగా ఏదైనా చట్టవిరుద్ధమైన విక్రయ లావాదేవీలు జరిపితే నా క్లయింట్‌ల సమ్మతి / అనుమతి లేకుండా చేసినవారే బాధ్యత వహిస్తారు. వారికి కలిగే నష్టం మరియు అన్ని పర్యవసానాలకు వారే బాధ్యత వహిస్తారు మరియు సివిల్ మరియు క్రిమినల్ రెండింటి ప్రొసీడింగ్‌లు నా క్లయింట్లచే తీసుకోబడతాయి మరియు వాటితోపాటు పరిహార ఖర్చులను కూడా రికవరీ చేయబడగలరని ఇందుమూలంగా తెలియపరుస్తూ అందుకే ఈ పబ్లిక్ నోటీసు.

"నోటీసు షెడ్యూల్ / ప్లెయింట్ షెడ్యూల్" (O.S. 166/2024 అదనపు జూనియర్ సివిల్ జడ్జిల కోర్ట్ – నరసాపురం).

పశ్చిమగోదావరి జిల్లా, కొంతేరు గ్రామం యలమంచిలి మండలం, పాలకొల్లు సబ్ రిజిస్ట్రీ ఆర్.ఎస్.నెం. 224 అసెస్‌మెంట్ నెం. 494 పాత నెం. 4-69కి చెందినది, కొత్త డి.నెం. 4-65లో ఉన్న మొత్తం వస్తువులు ఉన్న ఇల్లుతో కూడిన రెండు స్థలాలకు ఈ క్రింది సరిహద్దులు:

అంశం నం.1 ఖాళీ స్థలం 194/1 చదరపు గజాల స్థలం సరిహద్దుల్లో ఉంది.
తూర్పు: 2 అంశాల సైట్, **పశ్చిమం:** పంచాయతీ రోడ్డు, **ఉత్తరం:** లేన్, జక్కంశెట్టి నెహ్రూ కాంపౌండ్ వాల్, **దక్షిణం:** బొట్టా వెంకటేశ్వరరావు ఇల్లు.
పై సరిహద్దుల మధ్య 194/1 చదరపు గజాల స్థలం.

అంశం నం.2 ఖాళీ స్థలం 200 చదరపు గజాల స్థలం కింద సరిహద్దుల్లో ఉంది.
తూర్పు: అసలు మినహా స్థలం, **పశ్చిమం:** 1వ అంశం సైట్, **ఉత్తరం:** లేన్, జక్కంశెట్టి సత్యనారాయణ మరియు ఇతరుల కాంపౌండ్ వాల్, **దక్షిణం:** పంది గొయ్యి అనే అసలు మినహా స్థలం.
పై సరిహద్దుల మధ్య 220 చదరపు గజాల స్థలం.

సం/- **పామర్తి నగేష్,** B.A., B.L.
సుంకర సుజాత, M.Com., B.L., న్యాయవాదులు,
తేది: 4-10-2024 ప్రధాన రహదారి, సెల్: 94411 71676, 99894 29995

ఎంపీడీవోల బాధ్యతల స్వీకరణ

పాలకొల్లు గ్రామీణ, న్యూస్‌టుడే: పాలకొల్లు మండల పరిషత్ ఎంపీడీవోగా ఎన్.ఎన్.ఉమామహేశ్వరరావు శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ ఎంపీడీవోగా పనిచేసిన సంగాని వెంకటేశ్వరరావు జంగారెడ్డిగూడెం బదిలీ అయ్యారు.

పెనుగొండలో.. పెనుగొండ, న్యూస్‌టుడే: పెనుగొండ ఎంపీడీవోగా టి.సూర్యనారాయణ మూర్తి శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. ఆయన వేలేరుపాడులో ఎంపీడీవోగా పని చేస్తూ బదిలీపై వచ్చారు. ఇక్కడ ఎంపీడీవోగా పని చేసిన ఎస్.శ్రీనివాస్ దొర రంపచోడవరం బదిలీ అయ్యారు. ★పెరవలి ఎంపీడీవో కార్యాలయంలో పరిపాలనాధికారిగా పనిచేసిన ఎస్.రమేశ్, సీనియర్ అసిస్టెంట్‌గా పనిచేసిన ఎ.వేణుగోపాలరావు బదిలీపై పెనుగొండ వచ్చారు.

నరసాపురంలో.. నరసాపురం గ్రామీణ, న్యూస్‌టుడే: నరసాపురం మండల పరిషత్ ఎంపీడీవోగా జీవీఎస్ రామకృష్ణంరాజు శుక్రవారం బాధ్యతలు చేపట్టారు. ఈయన ఇప్పటి వరకు ఉండ్రాజవరం ఎంపీడీవోగా పని చేసి ఇక్కడికి బదిలీపై వచ్చారు.

పోడూరులో.. పోడూరు, న్యూస్‌టుడే: పోడూరు మండల పరిషత్తు అభివృద్ధి అధికారి బి.లక్ష్మీ మంగా కుమారి శుక్రవారం బాధ్యతలు చేపట్టారు. ఈమె టి.నరసాపురంలో పనిచేస్తూ బదిలీలో ఇక్కడకు వచ్చారు.

యలమంచిలి తహసీల్దార్‌గా.. యలమంచిలి, న్యూస్‌టుడే: అధికారుల బదిలీల్లో భాగంగా ఇటీవల యలమంచిలి తహసీల్దార్‌గా బాధ్యతలు చేపట్టిన గ్రంధి పవన్ కుమార్‌ను యలమంచిలి కూటమి నాయకులు బొప్పన హరి కిషోర్, చిలుకూరి శ్రీనివాస్, కాసా సత్య, శ్రీనివాస్, కొడవటి ఫణి శుక్రవారం మర్యాద పూర్వకంగా కలిసి అభినందించారు. స్థానికంగా ఉన్న సమస్యలను ఆయనకు వివరించారు. పంచాయతీ కార్యదర్శిగా గంగన్న, వెలుగు ఏపీఎంగా సతీశ్‌కుమార్ కూడా శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు.

ఈవోపీఆర్డీగా నాగేంద్ర కుమార్.. నరసాపురం గ్రామీణ, న్యూస్‌టుడే: నరసాపురం మండల పంచాయతీ విస్తరణాధికారిగా కె.నాగేంద్ర కుమార్ శుక్రవారం బాధ్యతలు చేపట్టారు. ఈయన కాకినాడ రూరల్ మండలం నుంచి ఇక్కడికి బదిలీపై వచ్చారు. ఇప్పటి వరకు ఇక్కడ ఈవోపీఆర్డీగా పని చేసిన జి.ఆంజనేయ శర్మ ఉండ్రాజవరం మండలానికి బదిలీ అయ్యారు.

జలవనరుల శాఖ డీఈఈగా.. నరసాపురం గ్రామీణ, న్యూస్‌టుడే: నరసాపురం డివిజన్ జలవనరుల శాఖ డీఈఈగా సీహెచ్. వెంకట నారాయణ శుక్రవారం బాధ్యతలు చేపట్టారు. ఈయన ఇప్పటి వరకు పోలవరం స్పిల్ వే డివిజన్ డీఈఈగా పని చేస్తూ ఇక్కడికి బదిలీపై వచ్చారు.

తాడేపల్లిగూడెం

• తాడేపల్లిగూడెం • తణుకు

ఉచిత యోగా శిక్షణ



తాడేపల్లిగూడెం అర్బన్, న్యూస్‌టుడే: పట్టణంలోని సుబ్బారావుపేట గుణ్ణం ఫంక్షన్ హాలులో ఎయిర్ స్ట్రిప్ మహిళా వాకర్స్ ఆధ్వర్యంలో ఉచిత యోగా శిక్షణ శిబిరాన్ని శుక్రవారం ప్రారంభించారు. యోగా గురువు బడుగు చంద్రశేఖర్ ఆధ్వర్యంలో ఈ నెల 6 నుంచి 25 వరకు యోగా శిక్షణ తరగతులు నిర్వహించనున్నట్లు అధ్యక్షురాలు వనచర్ల విజయలక్ష్మి పేర్కొన్నారు. కార్యక్రమంలో నాయకులు తదితరులు పాల్గొన్నారు.

కలెక్టర్ ఆదేశాలతో కదిలిన యంత్రాంగం

మహాదేవపట్నం (ఉండి), న్యూస్‌టుడే: కలెక్టర్ నాగరాణి ఆదేశాలతో యంత్రాంగం మహాదేవపట్నం గ్రామ పరిధి ఉప్పరగూడెం ప్రాంతంపై దృష్టి సారించింది. గత నెల 30న ఉప్పరగూడెం ప్రాంతాన్ని కలెక్టర్ సందర్శించగా తాగునీటి సమస్యను స్థానికులు ఆమె దృష్టికి తీసుకెళ్లారు. దీనిపై కలెక్టర్ స్పందించి గ్రామ కార్యదర్శితో మాట్లాడారు. అన్ని ప్రాంతాలకు స్వచ్ఛమైన నీరందించాలని ఆదేశించారు. మరుసటి రోజు నుంచి ఆ ప్రాంతంలో ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ హరినారాయణ, సర్పంచి వనిమా నాగ వెంకట సుబ్బలక్ష్మి, కార్యదర్శి పవన్‌కుమార్ నేతృత్వంలో పైపులైన్ మరమ్మతులు చేపట్టారు. ఉప్పరగూడెం ప్రాంతానికి శివారున్న నాలుగు వాల్వులను తెరిచి నీటిని బయటకు తోడించారు.

మేమున్నాం.. మీకు తోడుగా..
10 AM to 1 PM

తాడేపల్లిగూడెం	:79950 67078
పెంటపాడు	:79939 36123
తణుకు గ్రామీణ	:85558 50851
అత్తిలి	:91548 46774

తాడేపల్లిగూడెం వన్‌టౌన్, న్యూస్‌టుడే

సమస్య: యాగర్లపల్లిలోని ఖాళీ స్థలాల్లో పందులు సంచరిస్తూ పరిసరాలు కాలుష్యం చేస్తున్నాయి. **- ప్రసాద్, స్థానికుడు**

సమాధానం: పందుల సంచారం అరికట్టేలా చర్యలు చేపడతాం **- సోమేశ్వరరావు, శానిటరీ ఇన్‌స్పెక్టర్**

సమస్య: జీవిత బీమా కార్యాలయానికి వెళ్లే రహదారిలో చెత్త రహదారి పైకి వస్తోంది **- రవీంద్ర, స్థానికుడు.**

సమాధానం: చెత్త తొలగించేలా చర్యలు చేపడతాం **- శ్రీమన్నారాయణ, శానిటరీ ఇన్‌స్పెక్టర్**

పెంటపాడు, న్యూస్‌టుడే

సమస్య : పెంటపాడు కుమ్మరిపుంత ప్రభుత్వ జూనియర్ కళాశాల వద్ద చెత్త, వ్యర్థాలు పడేస్తున్నారు. దుర్వాసన వస్తుండటంతో విద్యార్థులు, స్థానికులు ఇబ్బందులు పడుతున్నారు. **- రాజు**

సమాధానం : చెత్త, వ్యర్థాలు తొలగిస్తాం. **- శోభన్‌కుమార్, పంచాయతీ కార్యదర్శి**

సమస్య : పెంటపాడు మండలం ప్రత్తిపాడులో పందులు స్వైరవిహారం చేస్తున్నాయి. **- సురేంద్ర, స్థానికుడు.**

సమాధానం : పందులు పట్టుకొని మరో ప్రాంతానికి తరలించడానికి చర్యలు తీసుకుంటాం. **- ప్రసాద్, ఈవోపీఆర్డీ**

చిట్టడవులు కావు.. మైదానాలు

అటకెక్కిన ఆటలు

మండపాక, తణుకు గ్రామీణం, న్యూస్‌టుడే

జిల్లా, రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో క్రీడా పోటీలు సాగుతున్నాయి. కానీ క్రీడాకారులకు సాధన చేసేందుకు సరైన ఆటస్థలం లేదు. నియోజకవర్గంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలల్లో మైదానాలు చిట్టడవులను తలపిస్తున్నాయి. పలు చోట్ల వీటి నిర్వహణ గాలికొదిలేయడంతో ఆడుకునేందుకు విద్యార్థులకు అవస్థలు తప్పడంలేదు. గడ్డి మొలిచి మైదానాలు అధ్వానంగా మారాయి.

నాడు నేడులో దక్కని చోటు

నాడు-నేడుతో సర్కారు బడులు రూపురేఖలు మారుస్తామన్న గత వైకాపా సర్కారు మైదానాలను విస్మరించింది. మరోవైపు ప్రారంభించిన పనులు కూడా పూర్తి చేసిన దాఖలాలు లేవు. పాఠశాలల నిర్వహణకు నిధులు కేటాయించకపోవడంతో సుద్ద ముక్కలు సైతం ఉపాధ్యాయులు కొనుగోలు చేయాల్సిన పరిస్థితులు ఏర్పడ్డాయి.

ఇదీ పరిస్థితి.. నియోజకవర్గంలో పట్టణం, తణుకు, ఇరగవరం, అత్తిలి మండలాల్లో 26 జడ్పీ ఉన్నత పాఠశాలలు ఉండగా 12వేలకు పైగా విద్యార్థులు చదువుకుంటున్నారు. పలు పాఠశాలల్లో మైదానాలే లేకపోవడం గమనార్హం. మరి కొన్ని పాఠశాలల్లో నిర్వహణ లేకపోవడంతో అధ్వానంగా మారాయి.




ఇరగవరం మండల కేంద్రంలోని జడ్పీ ఉన్నత పాఠశాల ఇది. 350 మంది విద్యార్థులు చదువుకుంటున్నారు. అనుమాజీ పాలెం, అర్ధునుడి పాలెం, గోటేరు తదితర గ్రామాల విద్యార్థులు పాఠశాలకు వస్తుంటారు. క్రీడా మైదానాన్ని నాయకులు, అధికారులు పట్టించుకోకపోవడంతో నిరుపయోగంగా మారింది.

మండలాలు తణుకు పట్టణం 3 / తణుకు మండలం 7 / ఇరగవరం 7 / అత్తిలి 9



ఇరగవరం మండలం రేలంగి జడ్పీ ఉన్నత పాఠశాలలో మైదానం పల్లంగా ఉంది. కొద్ది పాటి వర్షానికే నీట మునుగుతుంది. పాఠశాలలో సుమారు 400 మంది విద్యార్థులు చదువుకుంటున్నారు. రేలంగితో పాటు, బొబ్బరాజుపాలెం, చుక్కావారితోట తదితర గ్రామాల విద్యార్థులకు ఈ పాఠశాలే ఆధారం. మైదానం అధ్వానంగా ఉండటంతో క్రీడల్లో రాణించలేకపోతున్నారు.



ఇరగవరం మండలం తూర్పువిప్పర్రు ఉన్నత పాఠశాల క్రీడా ప్రాంగణం దుస్థితి ఇది. చిట్టడవిని తలపిస్తుండటంతో విద్యార్థులు ఆటలకు దూరమయ్యారు. సుమారు 350 మంది వరకు ఇక్కడ చదువుకుంటున్నారు. విషసర్పాలు సంచరిస్తుండటంతో ఎప్పుడు ఏ ప్రమాదం సంభవిస్తుందోనని భయాందోళనకు గురవుతున్నారు.

లోకేశ్‌ను కలిసిన వలవల బాబ్జీ

తాడేపల్లిగూడెం టూటౌన్, న్యూస్‌టుడే: మంత్రి నారా లోకేశ్‌ను శుక్రవారం అమరావతిలోని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసినట్లు తాడేపల్లిగూడెం నియోజకవర్గ తెదేపా ఇన్‌ఛార్జి వలవల బాబ్జీ తెలిపారు. నియోజకవర్గంలోని ప్రధాన సమస్యలను నారా లోకేశ్ దృష్టికి తీసుకెళ్లామని అభివృద్ధికి నిధులు కేటాయించాలని కోరామన్నారు. దీనికి నారా లోకేశ్ సానుకూలంగా స్పందించినట్లు చెప్పారు.

తెలుగు సాహితీ సమాఖ్య సమావేశం

తాడేపల్లిగూడెం అర్బన్, న్యూస్‌టుడే: పట్టణంలోని దన రెసిడెన్సీలో తెలుగు సాహితీ సమాఖ్య సమావేశం శుక్రవారం జరిగింది. ఈ సందర్భంగా సభ్యులు నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా ప్రముఖ న్యాయవాది పైలు శ్రీనివాసరావు, కోశాధికారి మండపల్లి నాగేంద్రరావు ఎన్నికయ్యారు.

ఎంపీడీవోగా శామ్యూల్ బాధ్యతల స్వీకరణ

అత్తిలి గ్రామీణం, న్యూస్‌టుడే: అత్తిలి మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో బదిలీలలో భాగంగా ఎంపీడీవోగా పి.శామ్యూల్ శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. పరిపాలనాధికారి అన్నపూర్ణేశ్వరి, సీనియర్ సహాయకులు సత్యనారాయణమూర్తి, జూనియర్ సహాయకులుగా సాయిమాధురి బాధ్యతలు స్వీకరించారు.

గాయత్రీ.. నమోస్తుతే!



బాలాత్రిపుర సుందరి



బైరాగిమఠంలోని అమ్మవారు



సర్వమంగళ అమ్మవారు



వాసవీ అమ్మవారు

తాడేపల్లిగూడెం వన్‌టౌన్, అర్బన్, టూటౌన్, పెంటపాడు, న్యూస్‌టుడే : తాడేపల్లిగూడెం మండలం ముత్యాలాంబపురంలో కొలువైన ముత్యాలమ్మ దేవస్థానంలోని అమ్మవారు శుక్రవారం లలితా త్రిపురసుందరిదేవిగా దర్శనమిచ్చారు. అధిక సంఖ్యలో భక్తులు అమ్మవారిని దర్శించుకుని కుంకుమ పూజలు నిర్వహించారు. ఈవో హరేరామప్రసాద్ ఏర్పాట్లు పర్యవేక్షించారు. ★ పెంటపాడు మండలంలోని పలు ఆలయాల్లో శుక్రవారం అమ్మవారిని బాలాత్రిపుర సుందరి దేవి, లతితా త్రిపుర సుందరిదేవీలుగా అలంకరించి ప్రత్యేక పూజలు చేశారు. ★ పురదేవత బలుసులమ్మ దేవస్థానంలో శుక్రవారం విశేష పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఆలయ ప్రాంగణంలో చేపట్టిన సామూహిక కుంకుమ పూజల్లో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఉత్సవ కమిటీ సభ్యులు అమ్మవారిని కాశీ పూర్ణ దేవిగా అలంకరించారు.



బలుసులమ్మ ఆలయ ప్రాంగణంలో కుంకుమ పూజలు

అత్తిలి గ్రామీణం, తణుకు గ్రామీణం, న్యూస్‌టుడే: అత్తిలి తిరుమల తిరుపతి దేవస్థానం సమీపంలోని కనక దుర్గమ్మ, పెద్ద వంతెన వద్ద కొలువైన చాముండేశ్వరి దేవిని బాలత్రిపుర సుందరిగా విశేష అలంకరణ చేశారు. విజయ చాముండేశ్వరీ ఆలయ ప్రాంగణంలో హోమాలు చేశారు. శుక్రవారం మహిళా భక్తులు అమ్మవార్లను దర్శించుకుని ప్రత్యేక కుంకుమ పూజలు నిర్వహించారు.

★ మండపాక యల్లారమ్మను శుక్రవారం ప్రత్యేక కుంకుమ పూజలు చేసి అలంకరించి భక్తులకు దర్శనమిచ్చారు. ★ పైడిపర్రు బస్టాండ్ సెంటర్‌లోని కనకదుర్గను గాయత్రిదేవిగా అలంకరించి భక్తులకు దర్శనమిచ్చారు.



అత్తిలి: చాముండేశ్వరీ దేవి



కాశీ అన్నపూర్ణ దేవిగా బలుసులమ్మ



మండపాక యల్లారమ్మ



ఎస్వీఆర్ సర్కిల్‌లో..

ఉచిత ఇసుక విధానం అమలు చేయండి



వేల్పూరు పంచాయతీ కార్యదర్శికి వినతి పత్రం అందిస్తున్న నాయకులు

తణుకు గ్రామీణం, న్యూస్‌టుడే : రాష్ట్రంలో ఉచితంగా ఇసుక ఇస్తామంటూ ఎన్నికల ముందు ఎన్డీయే ప్రభుత్వం ఇచ్చిన హామీ తక్షణం అమలు చేయాలని వేల్పూరు బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ గౌరవ అధ్యక్షుడు బళ్ల చిన వీరభద్రరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సీపీఎం పార్టీ రాష్ట్ర కమిటీ ఇచ్చిన పిలుపు మేరకు వేల్పూరు బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో బస్టాండ్ సెంటర్‌లో నిరసన ప్రదర్శన చేశారు. అనంతరం పంచాయతీ కార్యదర్శి సుంకర రత్నమాలిక డిమాండ్లతో కూడిన వినతి పత్రం అందజేశారు. మల్లికార్జునరావు, వెంకటేశ్వరరావు, రామకృష్ణ, గణేశ్, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

CHANGE OF NAME

I. **PEDDIREDDY RAJYALAKSHMI** (New name) W/o kadiyam srinivasa rao previously called KADIYAM RAJYA LAKSHMI (old name) resident of H.No. 7-40-4. satya vathi nagar Tadepalli gudem west godavari dt andhara-pradesh Pin. 534101 do hereby declare that I have changed my name from **KADIYAM RAJYALAKSHMI** (old name as Per Passport) to **PEDDIREDDY RAJYALAKSHMI** (new name) for future all purposes

బండంత అండ..!

● ఏటా మూడు సిలిండర్లు ఉచితం ● దీపావళి నుంచి అమలు

వేల్పూరు, తణుకు గ్రామీణం, న్యూస్‌టుడే

ఉచిత గ్యాస్ సిలిండర్ల పథకాన్ని దీపావళి పండగనాడు ప్రారంభించనున్నట్లు ఇటీవల సీఎం చంద్రబాబు ప్రకటించారు. ప్రస్తుతం గ్యాస్ సిలిండర్ ధర రూ.811 ఉంది. కేంద్ర ప్రభుత్వం రూ.10.62 రాయితీ అందిస్తోంది. ఇంట్లో నలుగురు కుటుంబ సభ్యులు ఉంటే ఎంత పొదుపుగా వినియోగించినా రెండు నెలలకు ఒకటి చొప్పున ఏటా ఆరు సిలిండర్లు అవసరమవుతాయి. ఈ నేపథ్యంలో ఎన్డీయే సర్కారు ఏకంగా మూడు సిలిండర్లు ఉచితంగా అందించనుంది.



"ఉచిత గ్యాస్ సిలిండర్ల పథకంతో మధ్య తరగతి ప్రజలకు ఎంతో మేలు జరుగుతుంది. చిన్న కుటుంబాలకు ఏడాదికి మూడు సిలిండర్లు సరిపోతాయి. వంట గ్యాస్ రూపేణా ఎలాంటి ఆర్థిక సమస్య ఉండదు." అని కృష్ణవేణి ఆనందం వ్యక్తం చేశారు.



'ప్రస్తుతం కూరగాయలు నుంచి వంటింటి నూనె వరకు ధరలు విపరీతంగా పెరిగిపోయాయి. ఈ తరుణంలో గ్యాస్ సిలిండర్ల కొనుగోలుకు మరిన్నీ ఇబ్బందులు పడాల్సిన పరిస్థితి. దీపావళి నుంచి మూడు సిలిండర్లు ఇస్తామని ప్రకటించడం సీఎం చంద్రబాబుపై మరింత నమ్మకం పెరిగింది.' తణుకు పట్టణానికి చెందిన రేవతి పేర్కొన్నారు.

మండలాలు : తణుకు, ఇరగవరం, అత్తిలి	
ఏజెన్సీలు 8	కనెక్షన్లు: 1,28,000

ఈనాడు కథనానికి స్పందన

చెత్త తొలగింపు.. తణుకు గ్రామీణం, న్యూస్‌టుడే : 'ఎక్కడ చెత్త అక్కడే' శీర్షికన శుక్రవారం 'ఈనాడు'లో ప్రచురితమైన కథనానికి రేలంగి పంచాయతీ కార్యదర్శి స్పందించారు. ఇందిరానగర్‌లో రహదారి పక్కన వేసిన వ్యర్థాలను తొలగించారు.

చోరీపై కేసు నమోదు

అత్తిలి గ్రామీణం, తణుకు గ్రామీణం, న్యూస్‌టుడే : తణుకులో గురువారం అర్ధరాత్రి దాటాక ఒక మిల్క్ డైరీలోకి గుర్తు తెలియని వ్యక్తులు నగదు అపహరించారు. తణుకు ఆలమూరి వారి వీధిలో శ్రీనివాస మిల్క్ డైరీ దుకాణం షట్టర్ తాళాలు పగలగొట్టి లోపల ఉంచిన రూ.లక్ష నగదు అపహరించుకుపోయారు. సీసీ కెమెరాలో నమోదైన దృశ్యాల ఆధారంగా యజమాని రాజబాబు ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఎస్సై చంద్రశేఖర్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామన్నారు.

మహిళ అదృశ్యంపై కేసు

తణుకు గ్రామీణం, న్యూస్‌టుడే: వివాహిత అదృశ్యంపై కేసు నమోదు చేసినట్లు పట్టణ ఎస్సై చంద్రశేఖర్ తెలిపారు. ఉండ్రాజవరం గ్రామానికి చెందిన వివాహిత (22), ఆమె భర్త తణుకు పట్టణంలోని వివిధ వస్త్ర దుకాణాల్లో పని చేస్తుంటారు. బుధవారం ఉదయం ఆటోలో ఆమె వెళ్లి తిరగి రాలేదని భర్త ఫిర్యాదులో పేర్కొన్నారు.

రహదారికి మోక్షం

తాడేపల్లిగూడెం అర్బన్, న్యూస్‌టుడే: పదిహేనేళ్లగా ఎదురుచూస్తున్న రహదారి నిర్మాణానికి ఎట్టకేలకు మోక్షం లభించిందని ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ అన్నారు. స్థానిక గణేశ్ నగర్ రోడ్డును ఎమ్మెల్యే శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అధికారంలోకి వచ్చిన 100 రోజులకే రహదారి నిర్మాణానికి శంకుస్థాపన చేయడం జరిగిందన్నారు. త్వరలో పనులు ప్రారంభిస్తామని పేర్కొన్నారు.

విశాలాంధ్ర ప్రచురణాలయం కృషి అభినందనీయం

తణుకు గ్రామీణం, న్యూస్‌టుడే: తెలుగు సాహితీ, సాంస్కృతిక రంగాల్లో ఎందరో గొప్ప కవులు, రచనలు ముద్రించి ప్రజలకు అందిస్తున్న విశాలాంధ్ర ప్రచురణాలయం కృషి అభినందనీయమని ఎమ్మెల్సీ వంకా రవీంద్రనాథ్ అన్నారు. స్థానిక పాలిటెక్నిక్ కళాశాల వద్ద ఏర్పాటు చేసిన విశాలాంధ్ర పుస్తక ప్రదర్శనను రవీంద్రనాథ్ ప్రారంభించి మాట్లాడారు. చిన్నారుల నుంచి వృద్ధుల వరకు అన్ని వర్గాల ప్రజలకు అవసరమైన పుస్తకాలు విశాలాంధ్ర ప్రచురణాలయం అందించడం గొప్ప విషయమన్నారు. జ్ఞాన సముపార్జనకు పుస్తకపఠనం ప్రతి ఒక్కరికీ అవసరమన్నారు. డీవీవీయస్ వర్మ, సీపీఐ జిల్లా కార్యదర్శి కోనాల భీమారావు, రమేష్, సీపీఐ పట్టణ కార్యదర్శి నాగరాజు, విశాలాంధ్ర ప్రచురణాలయం ప్రతినిధి రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.



సంచార వాహనం వద్ద రవీంద్రనాథ్, నాయకులు

ఆధునిక సాంకేతికతపై పట్టు అవసరం

తాడేపల్లిగూడెం అర్బన్, న్యూస్‌టుడే: విద్యార్థులు ఆధునిక సాంకేతికతపై పట్టు సాధించాలని తిరుపతి ఐఐటీ డీన్ అకడమిక్ అఫైర్స్ డాక్టర్ రామకృష్ణ పేర్కొన్నారు. స్థానిక ఏపీ నిట్‌లోని రవీంద్ర భారతి ఆడిటోరియంలో డీప్ లెర్నింగ్ అండ్ కంప్యూటర్ విజన్ అంశంపై అవగాహన కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువతరం నైపుణ్యాలను మెరుగుపరుచుకోవాలని సూచించారు. లక్ష్య సాధనకు నిరంతరం శ్రమించాలన్నారు. అనంతరం నిట్ ఆచార్యులు రామకృష్ణను ఘనంగా సత్కరించారు. విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



రామకృష్ణను సత్కరిస్తున్న నిట్ ఆచార్యులు

మొక్కలు లేని కుండీలు



తణుకులో రైలువంతెనపై ఇలా..

తణుకు, తాడేపల్లిగూడెంలలోని వంతెనల నడకదారుల్లో కుండీలు ఏర్పాటుచేసి అందులో మొక్కలు నాటారు. నిర్వహణ కొరవడటంతో మొక్కలు కనుమరుగయ్యాయి. మొక్కలను నాటడం ఎంత ముఖ్యమో.. వాటిని పరిరక్షించడమూ ప్రధానమే. అధికారులు పరిశీలించి కుండీల్లో మొక్కలను ఏర్పాటు చేయాలని స్థానికులు కోరుతున్నారు. **- ఈనాడు, తాడేపల్లిగూడెం**



తాడేపల్లిగూడెం కడకట్ల వంతెనపై ..

తాగునీటి వనరుల కాలుష్యాన్ని అరికట్టాలని వినతి

నరసాపురం, న్యూస్‌టుడే: నియోజకవర్గంలోని తాగునీటి వనరులు కలుషితమవుతున్నాయని వాటిని అరికట్టేందుకు చర్యలు తీసుకోవాలని వైఎస్‌పాలెం మాజీ సర్పంచి కూనపరెడ్డి వీవీవీ సత్యనారాయణ ఆర్డీవో దాసి రాజుకు శుక్రవారం వినతి పత్రం అందించారు. నరసాపురం పురపాలక సంఘంలోని మురుగు నీరు సాగు నీటి కాలువల్లోకి వదులుతున్నారని, దాన్ని నివారించాలని, మురుగు కాలువల ప్రక్షాళన చేయించాలని ఆ వినతి పత్రంలో కోరారు.